www.prajamantalu.com

Praja mantalu, Jagtial

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి : 5 పేజీలు - 8

సంచిక : 07 వెల - రూ. 5:00

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri





## నదీగర్భ మెట్రోకు ప్రధాని మోడీ ప్రారంభం

● మమతతో కలసి జెండా ఊపిని మోడీ ● మెట్రోలో ప్రయాణిస్తూ ప్రజలకు అభివాదం

కోల్‌కతా, మార్చి 6 (ప్రజా మంటలు): దేశంలో తొలి అండర్ రివర్ మెట్రో రైలును ప్రధాని మోదీ బుధవారం కోల్ కతాలో ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ కింద హుగ్లీ నది దిగువన రైలు మార్గాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.120 కోట్ల ఖర్చు చేశారు. కోల్ కతా ఈస్ట్ వెస్ట్ మధ్య 16.6 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని నిర్మించారు. 10.8 కిలోమీటర్లు భూగర్భంలో ఉంది. హౌవ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఉన్న లైన్‌లో భాగంగా 520 మీటర్ల పొడవు గల అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలో ఈ దూరాన్ని మెట్రో రైలు 45 సెకన్లలో పూర్తి చేస్తుంది. ఈ సొరంగాన్ని నదీ గర్భానికి 16 మీటర్ల లోతులో, భూమి లోపలికి 32 మీటర్ల లోతులో నిర్మించారు. ఈ సొరంగం అంతర్గత వ్యాసం 5.5 మీటర్లుగా.. బాహ్య వ్యాసం 6.1 మీటర్లుగా ఉంది. మిగతా 2లో..

## గ్రూప్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్**

**ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష**

**నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు**



హైదరాబాద్, మార్చి 6 (ప్రజా మంటలు): తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త వచ్చింది. నియామక పరీక్షల తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష తేదీలను బుధవారం నాడు టీఎస్ పీఎస్సీ ప్రకటిచింది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలను నిర్వహిస్తామని ప్రకటించారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ జూన్ 9న నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 న ప్రారంభం మిగతా 2లో..


## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి



**కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించే ఛాన్స్**

**గెలుపు గుర్రాలు లక్ష్యంగా అభ్యర్థులు ఎంపిక**

న్యూఢిల్లీ, మార్చి 6 (ప్రజా మంటలు): కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించనున్ననేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారంఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసీసీలో జరిగే స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి సీఎం హాజరు కానున్నారు. తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తును ఏఐసీసీ పూర్తి చేయనుంది. ఒకటి రెండు రోజుల్లో మెజారిటీ లోక్‌సభ స్థానాలను ఏఐసీసీ ప్రకటించనుంది. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ముగిసిన విషయం తెలిసిందే. మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ కూడా ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపిక బాధ్యత రేవంత్‌కు అధిష్ఠానం అప్పజెప్పింది. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులను రేవంత్ మిగతా 2లో..



## 18 నుంచి టెన్త్ పరీక్షలు

**అందుబాటులోకి హాల్‌టిక్కెట్లు** వార్త 2లో

# మా ప్రభుత్వం జోలికి వస్తే .. అంతుచూస్తా

- వారు పదేళ్లు పాలిస్తే మాపై అప్పడే విమర్శలా
- పాలమూరు బిడ్డ సిఎం కావడం తట్టుకోలేకపోతున్నారు
- రాష్ట్రం కోసం మోడీతో అయినా..కెడితో అయిన కొట్లాడుతా
- మర్యాద ఇవ్వడంలో మన సంస్కృతిని నిలబెట్టా
- కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం
- కెసిఆర్‌ను గెలిపిస్తే ఏం చేయలేకపోయాడు
- కాలు ఇరిగిందని చెప్పి ..విమర్శలు చేస్తున్నాడు
- బిఆర్ఎస్ ప్రభుత్వ చిక్కుముళ్లు విప్పతున్నాం
- 30వేల ఉద్యోగాల భర్తీతో యువతకు భరోసా కల్పించాం
- పాలమూరు వేదికగా ఎన్నికల శంఖం పూరించిన సిఎం రేవంత్

వార్త 3లో



మహబూబ్‌నగర్, మార్చి 6 (ప్రజామంటలు): ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తమ ప్రభుత్వం జోలికొస్తే అంతు చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన 'పాలమూరు ప్రజాదీవెన' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పదవులు కాదు కార్యకర్తలే శాశ్వత మని ఎప్పుడూ నేతలకు చెబుతూ ఉంటా. సామాన్య కార్యకర్త నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించా. ప్రధాని మోదీకి వినతిపత్రం ఇస్తే కొందరు విమర్శిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని అడగాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా నాపై ఉంది. ఘర్షణ వైఖరి ప్రభుత్వాల మధ్య ఉండొద్దనే వినతిపత్రం ఇచ్చాం. అడిగిన పనులు చేయకపోతే చాకిరేవు పెడతాం. తెలంగాణ అభివృద్ధికి మోదీ సహకరించకపోతే అన్ని రాష్ట్రాలు తిరిగి మరీ కేంద్రంపై పోరాటం చేస్తా. కేటీఆర్, హరీశ్‌రావును చూస్తే.. భారాస 'బిల్లా రంగా సమితి' అనిపిస్తుంది. పాలమూరు ప్రజలు ఇచ్చిన అండతో దేశంలోని మోదీ, రాష్ట్రంలోని కేడీతోనైనా కొట్లాడతా. పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. వంశీచందర్‌రెడ్డిని మిగతా 2లో..

## రైతులకు అండగా రైతునేస్తం

- కార్యక్రమానికి సిఎం రేవంత్ శ్రీకారం
- కలిసికట్టుగా కరువును ఎదుర్కుందాం
- ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది
- ఆన్ లైన్‌లో 'రైతు నేస్తం' ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 6 (ప్రజా మంటలు): కరువు వచ్చినా.. ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయని, కలిసికట్టుగా కరువును ఎదుర్కుందామని సీఎం పిలుపునిచ్చారు. ఏడాదిగా సరైన వర్షపాతం లేకపోవటంతో రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని , అందుకే అన్ని ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రిజర్వాయర్ల నుంచి నీళ్లను విడుదల చేయాలని కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్ ప్రాంతంలోని రైతులు, నాయకులు డిమాండ్ మిగతా 2లో..

## ఆళ్లగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగివున్న లారీని ఢీకొన్న కారు**

**ప్రమాదంలో నవదంపతులతో పాటు తల్లిదండ్రులు మృతి**


**మొత్తం ఐదురుగు మృతి చెందినట్లు పోలీసుల వెల్లడి**

**మృతులంతా హైదరాబాద్ అల్వాల్ వాసులుగా గుర్తింపు**



నంద్యాల/హైదరాబాద్, మార్చి 6 (ప్రజా మంటలు): ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. కారులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఓ ఫ్యామిలీ తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరించింది. ఆళ్లగడ్డ మండలానికి చేరుకునే మిగతా 2లో..

## ప్రజా నాడి




## ఐదు మాడ్యూల్స్.. రెండు వాహక నౌకలు..

**చంద్రయాన్-4 ప్రాజెక్టు వివరాలు ప్రకటించిన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్**




బెంగళూరు (ప్రజా మంటలు): చంద్రయాన్-3 విజయంతో జాబిల్లిపై తదుపరి ప్రయోగానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సిద్ధమవుతోంది. చంద్రయాన్-4 లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ పేరుతో చేపట్టబోయే ఈ ప్రాజెక్ట్ రెండు దశల్లో ఉంటుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. దీనికోసం రెండు వాహక నౌకలను సిద్ధం చేయనున్నారు. ఇటీవల జరిగిన నేషనల్ స్పేస్ సైన్స్ సింపోజియమ్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఇందులోభాగంగా చంద్రుడి పైనుంచి రాళ్లు, మట్టి నమూనాలను భూమి మీదకు తీసుకురావాలని మిగతా 3లో..

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో హైదరాబాద్ వాసి మృతి

**- మృతదేహం తెప్పించాలని కుటుంబసభ్యుల విజ్ఞప్తి**



కీవ్ (ప్రజా మంటలు): రష్యా- ఉక్రెయిన్ పోరులో హైదరాబాద్ వాసి మృతి చెందాడు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతూ నగరానికి చెందిన మహ్మద్ అఫ్సాన్(30) అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయాన్ని అధికారులు బుధవారం వెల్లడించారు. కాగా రష్యా సైన్యానికి సహాయక సిబ్బందిగా పనిచేస్తున్న దాదాపు 20 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన కొద్ది రోజులకే ఈ విషాదం వెలుగు చూసింది. రష్యా సైన్యంలో ప్రస్తుతం ముగ్గురు హైదరాబాదీలు ఉన్నారు. ఈ ముగ్గురిని ఇండియాకు తీసుకురావాలని మిగతా 2లో..



## యాదగిరిగుట్ట నిర్మాణంపై విచారణ చేయిస్తాం

**- లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఒక్క సీటూ రాదు:మంత్రి కోమటిరెడ్డి**

భువనగిరి (ప్రజా మంటలు): యాదగిరిగుట్ట నిర్మాణంపై విచారణ చేయిసా ్తమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆర్‌ఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై మార్పులు చేర్పులు ఉంటాయని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మిగతా 2లో..

## ప్రజల్లో ఉన్నప్పుడు మాటలు జారొద్దు

**- రాహుల్‌కు ఈసీ సూచన**



దిల్లీ (ప్రజా మంటలు): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘం కీలక సూచన చేసింది. ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడు ఆచితూచి మాట్లాడాలంది. ప్రధాని మోదీని ఉద్దేశించి గతంలో పనౌతి, పిక్ పాకెట్ వ్యాఖ్యలపై దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈసీ ఈ సూచనలు చేసిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే, ఎన్నికల ప్రచారంలో నేతలు, స్టార్ క్యాంపెయినర్లు వ్యవహరించాల్సిన తీరుపై జారీ చేసిన అడ్వైజరీని అనుసరించాలని సూచించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీని ఉద్దేశించి వివిధ సందర్భాల్లో పనౌతి (దురదృష్టవంతుడు), పిక్ పాకెట్ అంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. దీనిపై గతేడాది



## కాంగ్రెస్‌లోకి కోనప్ప!

**- సీఎం రేవంత్‌తో సిర్పూరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భేటీ**

**- బిఎస్పీతో కేసీఆర్ మైత్రిపై ఆగ్రహం** వార్త 2లో

## స్థలం ఉన్నవారికే నగదు సాయం

**- 11న భద్రాచలంలో సీఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం**


**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్ (ప్రజా మంటలు): ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు.

మొదటి పేజీ తరువాయి

# రైతులకు అండగా రైతునేస్తం




చేస్తున్నారని చెప్పారు. రైతులందరూ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎండాకాలంలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాల్సిన అవసరముందని, అందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బుధవారం ఉదయం తన నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ సెక్రెటరీ, కమిషనర్? రఘునందనరావు, డైరెక్టర్? గోపి, రైతు సంఘాల ప్రతినదులు సుంకెట అన్వేష్ రెడ్డి, నల్లమాల వెంకటేశ్వరరావు, వై వెంకటేశ్వరరావు సచివాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. తాము పండిస్తున్న పంటల ద్వారా లాభాలు సాధిస్తున్న తీరును వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదిక లకు వీడియో కాన్ఫరెన్స్ అను సంధానం చేసి నేరుగా రైతుల సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం వినూత్నంగా ఈ కార్యక్రమం చేపట్టింది. తొలి విడతగా ప్రయోగాత్మకంగా 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రూ.97 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టింది. దీంతో రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో, పంట పొలాల్లో ఉండే రైతులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ల సమస్యలను తెలుసుకుంటుంది. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు అధునాతన మెలకువలను ఎప్పటికప్పుడు వారికి అందిస్తుంది. ఆదర్శ రైతుల తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేందుకు వీలు కల్పిస్తుంది. వీడియో కాన్ఫరెన్స్ లో చేపట్టిన ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రతి సీజన్లో రైతులు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఎప్పటికప్పుడు వాళ్లకు సలహాలు సూచనలిచ్చేందుకు రైతు నేస్తం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. నేరుగా రైతులు వ్యవసాయ నిపుణులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వెళ్లాలని, అందులో భాగంగానే రైతుల సమస్యలను తెలుసుకోవాలనే ఆలోచనతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రైతులతో కలిసి మెలిసి భవిష్యత్ కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. విత్తనాలు, ఎరువులు, ఏ పంట వేయాలనేది మొదలు పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకునేంత వరకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కాకుండా లాభసాటి ధర రావాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతులకు విత్తనాలు అందుబాటులోకి తీసుకురావటం, ఐకేపీ సెంటర్లు, మార్కెట్ యార్డుల ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలన్నీ చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 రకాల పంటలు పండటానికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని, కేవలం వరి లేదా పత్తి మిర్చీ పంటలకే పరిమితం కావద్దని రైతులకు సీఎం సూచించారు. ఇతర పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. తక్కువ నీళ్లతో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి, ఎక్కువ లాభాలు వచ్చేలా పంటలను ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, దీంతో తమ సమస్యలను సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావచ్చని అన్నారు. ప్రస్తుతం 110 సెంటర్లలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో అన్ని గ్రామాలకు విస్తరిస్తామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల భీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుంబాన్ని రైతు బీమా పథకం ఆదుకుంటుందని అన్నారు. రైతులు ధీమాగా బతికేందుకు వీలుగా పంటల బీమా పని చేస్తుందని చెప్పారు. పంట పెట్టుబడి పెట్టినప్పటి నుంచి కరువు వచ్చినా, వరద వచ్చినా నష్టపరిహారం అందుతుందని, రైతులు పెట్టిన పెట్టుబడి వారికి తిరిగి వస్తుందని అన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉండదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.

# నేడు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి

హై కమాండ్‌కు వివరించనున్నారు. గెలుపు గుర్రాలకే సీట్లు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తొలి జాబితాలో సీటు దక్కించుకునేందుకు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో ఏకాభిప్రాయం ఉన్న సీట్లను ఏఐసీసీ నేడు ప్రకటించనుంది. తెలంగాణలో 17కి 17 సీట్లు గెలుస్తామని ఢంకా బజాయిస్తున్న కాంగ్రెస్, గెలుపు గుర్రాలను రంగంలోకి దించే కసరత్తును చివరిదశను తీసుకొచ్చింది. చాలా సెగ్మెంట్లలో ఇప్పటికే అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ అయ్యారు. నేడు ఢిల్లీలో కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీ అవుతోంది. తొలిజాబితాలో తెలంగాణ సీట్లను కాంగ్రెస్ ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణపై కాంగ్రెస్ ఫోకస్ చేస్తోంది. మహబూబ్‌నగర్ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి పేరును ఇప్పటికే సిఎం రేవంత్ ప్రకటించారు. మిగతా సీట్లపై మాత్రం హైకమాండ్ ప్రకటన చేస్తుందని చెబుతున్నారు. ఒకవైపు తెలంగాణ నుంచి బరిలోకి దిగాల్సిందిగా రాహుల్‌గాంధీని కాంగ్రెస్ నేతలు కోరారు. కేరళలోని వాయనాడ్‌లో సిపిఐ ఈసారి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దించడంతో, తెలంగాణ నుంచి ఆయన్ను బరిలోకి దించడానికి కాంగ్రెస్ నేతలు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో 17 సీట్ల టార్గెట్‌ను చేరుకోవాలంటే పార్టీకి మరింత జోష్ కావాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇందుకోసమే రాహుల్‌గాంధీని పోటీకి దించేలా లాబీయింగ్ చేస్తున్నారు. ఇప్పటికే ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డిని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. షెడ్యూల్ కంటే ముందే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే పార్లమెంట్ పరిధిలో పాలమూరు న్యాయ యాత్ర పేరుతో వంశీచంద్ రెడ్డి పర్యటన పూర్తి చేసుకున్నారు. ఈ యాత్ర ముగింపు సభకు ప్రజా దీవెన సభగా నామకరణం చేశారు. పాలమూరు ప్రజా దీవెన సభా వేదికగా జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి పలు వరాలు ప్రకటిస్తారని సమాచారం. విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ పలు విద్యాసంస్థల ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన చేసే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఉపఎన్నిక అభ్యర్థిని కూడా ప్రకటిస్తారని చెబుతున్నారు. ఇకపోతే నాగర్ కర్నూలు నుంచి తన పోటీ ఖాయమని మరో కాంగ్రెస్ నేత మల్లు రవి ప్రకటించారు. తనకు కాంగ్రెస్ అధిష్టానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. ఈ విషయం కూడా నేటి జాబితా ప్రకటనతో తేలిపోనుంది.

# నదీగర్భ మెట్రోకు ప్రధాని మోడీ ప్రారంభం

హౌవ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లడానికి 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది. అండర్ వాటర్ మెట్రో రైలు నడిచే మార్గంలో మొత్తం ఆరు స్టేషన్లు ఉండగా.. అందులో మూడు భూగర్భంలోనే ఉన్నాయి. అండర్ వాటర్ మెట్రో రైలు ప్రయాణం కోల్‌కతా వాసులకు కొత్త అనుభూతిని కలిగించనుంది. కోల్‌కతాలోని మరిన్ని మెట్రో మార్గాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. హౌరా మైదాన్-ఎస్ప్లానేడ్ మెట్రో మార్గం, కవి సుభాస్-హమంత ముఖోపాధ్యాయ మెట్రో మార్గం, తరటాలా-మజెర్‌హట్ మెట్రో మార్గం, రూబీ హాల్ క్లినిక్- రాంవాడి మెట్రో మార్గం వంటి తదితర మెట్రో లైన్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు. మెట్రోలో ప్రయాణిస్తూ మరో మెట్రోలోని ప్రయాణికులకు అభివాదం చేశారు ప్రధాని మోదీ. మోదీతో పాటు పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్, ప్రతిపక్ష నేత సువేందు అధికారి, పలువురు మెట్రో అధికారులు రైల్‌లో ఉన్నారు. మార్చి 7 నుంచి ఈ సర్వీస్‌లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కోల్‌కత్తాలో ఓ కీలక ప్రాజెక్ట్‌ని గతేడాదే ప్రారంభించారు ప్రధాని మోదీ. గతేడాది ఏప్రిల్‌లో అండర్ వాటర్ టన్నెల్‌లో ట్రైన్ సర్వీస్‌లను ప్రారంభించారు. ఇది కూడా భారత్‌లో తొలిసారి. ఇవి ప్రధాని మోదీ కోల్‌కత్తా ప్రజలకు ఇచ్చిన కానుకలు అంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి కలగా ఉండిపోయిన ఈ ప్రాజెక్ట్‌ని సాకారం చేసుకున్నామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ రూ.15,400 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేశారు. గత ఐదు రోజుల్లో రెండోసారి ప్రధాని మోదీ కోల్ కతా వచ్చారు. రూ.15,400 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ఉత్తర 24 పరగణ జిల్లాలో గల బరాసత్ వద్ద బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. బరాసత్, సందేశ్ ఖాళి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఉంటుంది. టీఎంసీ నేత షేక్ షాజహాన్ ఇష్యూకి సంబంధించి బెంగాల్‌లో రగడ నెలకొంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ బరాసత్‌లో ప్రసంగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# మా ప్రభుత్వం జోలికి వస్తే అంతుచూస్తా



ఎంపీగా, జీవన్‌రెడ్డిని పాలమూరు శాసనమండలి అభ్యర్థిగా గెలిపించండి. కృష్ణా జలాలు రాయలసీమకు తరలించుకు పోతుంటే కేసీఆర్ ఏం చేశారు? త్వరలోనే పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఈనెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించబోతున్నాం. తొలి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తాం. 11 వేలకు పైగా ఖాళీలతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. కేసీఆర్ వేసిన చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతూ నిరుద్యోగులకు న్యాయం చేస్తున్నాం. 3 నెలలుగా విశ్రాంతి లేకుండా సచివాలయానికి వెళ్తూ ప్రజా సమస్యలపై చర్చిస్తున్నాం అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా, మోదీ ప్రధానిగా పదేళ్లు ఉండొచ్చు.. కానీ, ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల ప్రభుత్వం వస్తే ఆరు నెలలు కూడా ఉండనీయరట. ఇదెక్కడి న్యాయం? ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొడతామనడం.. దేశానికి మంచిదా? విజ్ఞులు, మేధావులు ఆలోచన చేయాలని సిఎం అన్నారు. దుర్మార్గమైన రాజకీయాలకు పాతరేయాలి. పాలమూరు పేద బిడ్డ ఈ రాష్ట్రాన్ని పాలించకూడదా? ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదు.. మా జోలికొస్తే అంతు చూస్తాం. నల్లమల నుంచి తొక్కుకుంటూ వచ్చి కేసీఆర్‌ను రోడ్డుకు ఈడ్చా. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలి.. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి‘ అని సీఎం అన్నారు. ఇకపోతే రాష్ట్ర ప్రయోజనాల కోసం మోదీతో అయినా.. కేడీతో అయినా కొట్లాడుతానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధిపై మాత్రమే ప్రధానితో మాట్లాడానని అన్నారు. సీఎంగా నా బాధ్యత నిర్వర్తించాను. మర్యాద ఇవ్వడంలో మన సంస్కృతిని నిలబెట్టానని స్పష్టం చేశారు. దీనిని కూడా కొందరు రాజకీయ పబ్బం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. నిధులు ఇవ్వకపోతే బీజేపీని చాకిరేవు పెట్టి ఉతికి ఆరేస్తా. కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం జరుగుతుంది. మోదీతో అయినా కేడీతో అయినా కొట్లాడుతాను. ప్రధాని హోదాలో పాలమూరుకు మోదీ ఏం ఇచ్చాడు?' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. '2009లో మనం కేసీఆర్‌ను గెలిపించి లోక్‌సభకు పంపాం. కెసిఆర్ పాలనలో పాలమూరుకు ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? పాలమూరును దేశంలో ఆదర్శ జిల్లాగా అభివృద్ధి చేస్తా. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండి. పాలమూరు పిల్లగాడు సీఎం అయ్యాడని కేసీఆర్‌లో అక్కసు ఉంది. ఇంట్లో పడితే కేసీఆర్ రెస్ట్ తీసుకోకుండా.. కాంగ్రెస్ పార్టీని తిడుతున్నాడు. కేసీఆర్ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతున్నాం. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని పడగొడతానంటావా? పాలమూరు బిడ్డలు చదువుకోలేదా? పాలమూరు బిడ్డలు అగ్గి కణికలై పోరాడుతారు' అంటూ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెగా డీఎస్సీతో టీచర్ల నియామకానికి తెరలేపామన్నారు. అలాగే ప్రతి నెలా ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు వేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. కాంగ్రెస్ పాలనపై రాష్ట్రమంతా చర్చ జరుగుతోంది. కార్యకర్తలే మనకు ముఖ్యం. కార్యకర్తల వల్లే మనం అధికారంలో ఉన్నాం. కాంగ్రెస్ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. 2006లో ప్రజల అండతో జడ్పీటిసి అయ్యాను 2009, 2014లో కొడంగల్ ఎమ్మెల్యే అయ్యాను 2018లో మల్కాజిగిరిలో లోక్‌సభ సభ్యుడిని అయ్యాను. నాటి కష్టంతోనే నేను పీసీసీ చీఫ్ అయ్యానని అన్నారు. పాలమూరు బిడ్డలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావేంటే రాష్ట్రంలో మరో 20 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో మాట్లాడిన ఆయన.. తెలంగాణలో ప్రజా పాలన ఉందన్నారు. ఏ ఊరుకెళ్లినా ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. అప్పులకు మిత్తికట్టుకుంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. దేశంఈ స్థితిలో ఉండటానికి కారణం సోనియగాంధీనే అన్నారు. కేసీఆర్ కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పొత్తు పెట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ఉద్దండపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పారు.కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు . ఓట్లడిగే హక్కు బీఆర్ఎస్ నాయకులు కోల్పోయారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 20 శాతం కూడా పూర్తి కాలేదన్నారు. కేసీఆర్ పాలనలో అవినీతి ఆకాశానికి, ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలో ఉద్యోగాలు, చదువులు గాలికిపోయాయని విమర్శించారు. కృష్ణాజలాలపై రాష్ట్రానికి హక్కులు ఇవ్వకుండా కేంద్రం తగవులు పెడుతోందన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ఇవ్వని బీజేపీకి ఓట్లడిగే నైతిక హక్కు లేదన్నారు.

# గ్రూప్ పరీక్షల షెడ్యూల్ విడుదల

కానున్నాయి.తెలంగాణ వచ్చి పదేళ్లు అవుతున్నా, ఒక్కసారి కూడా గ్రూప్-1 పోస్టులు భర్తీ కాలేదు. గత నోటిఫికేషన్ రద్దు చేసి, మొత్తం 563 పోస్టుల భర్తీకీ కమిషన్ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రూప్-1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గత నోటిఫికేషన్ సమయంలో దరఖాస్తు చేసుకున్నవారు తాజా నోటిఫికేషన్ కు ఎలాంటి ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరంలేదు. సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14న సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. గరిష్ఠవయోపరిమితి 44 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాలకు పెంచారు.83 'గ్రూప్-2' పోస్టుల భర్తీకి గతంలోనే నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే పరీక్షా తేదీలను వాయిదా వేస్తూ వచ్చింది గత ప్రభుత్వం. చివరగా నవంబర్ నెలలో గ్రూప్ 2 ఎగ్జామ్ రీషెడ్యూల్ చేయగా.. ఎన్నికల షెడ్యూల్ కారణంగా ఈ ఏడాది జనవరిలో నిర్వహించడానికి రీషెడ్యూల్ చేసింది గత బోర్డ్. అంతలోనే ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పీఎస్సీ కమిషన్ చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిన నియమించింది. ఈ క్రమంలో ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించారు. మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణలో 'గ్రూప్-3' ఉద్యోగాల భర్తీకి టీఎస్ పీఎస్సీ 2022 డిసెంబరు 30న నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1363 ఖాళీలను భర్తీ చేయనున్నారు. పలు విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, ఆడిటర్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్ ఆడిటర్, అకౌంటెంట్ పోస్టులను టీఎస్ పీఎస్సీ భర్తీ చేయనుంది. గ్రూప్-3 పరీక్షలను నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహిస్తామని ప్రకటించారు.

తెలంగాణ నిరుద్యోగులకు బిగ్ అలర్ట్. టీఎస్‌పీఎస్సీ(÷ాఖాఅ) కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల షెడ్యూల్‌ను(ఇలీజీప ÷ాఇ‌ఠ‌టబ్గీ÷) ఖరారు చేసింది టీఎస్‌పీఎస్సీ. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ తాజాగా ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రకటించింది.

# 18 నుంచి టెన్త్ పరీక్షలు

## అందుబాటులోకి హాల్‌టిక్కెట్లు

హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు): తెలంగాణలో మార్చి 18వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ క్రమంలో మార్చి 7న పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లను బోర్డు విడుదల చేయనుంది. ఇప్పటికే పాఠశాలలకు విద్యార్థుల ప్రింటెండ్ హాల్ టికెట్లను పదో తరగతి పరీక్షల బోర్డు పంపించింది. అయితే వెబ్ సైట్ నుంచి కూడా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునేందుకు వీలు కల్పించింది. పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా టెన్త్ పరీక్షల కోసం 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి 5,08 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు, మార్చి 18వ తేదీనే ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్

మార్చి 18: ఫస్ట్ లాంగ్వేజ్(తెలుగు, కాంపోజిట్ కోర్సు)
మార్చి 19: సెకండ్ లాంగ్వేజ్( హిందీ)
మార్చి 21: థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 23: మ్యాథమెటిక్స్
మార్చి 26: సైన్స్ పేపర్ -1(ఫిజిక్స్)
మార్చి 28: సైన్స్ పేపర్ -2(బయాలజీ)
మార్చి 30: సోషల్ స్టడీస్
ఏప్రిల్ 1: ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ మొదటి పేపర్),
ఏప్రిల్ 2: ఒకేషనల్ కోర్సు(సంస్కృతం, అరబిక్ రెండో పేపర్)

## స్థలం ఉన్నవారికే నగదు సాయం

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు. బుధ వారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

## యాదగిరిగుట్ట నిర్మాణంపై విచారణ చేయిస్తాం

ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలల్లో ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజార్చారని ప్రతిపక్షాలు కామెంట్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. కానీ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డు నిర్మాణంలో ఎవరికీ ఇబ్బందులు కలగకుండా రహదారి నిర్మాణం ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిందని ధ్వజమెత్తారు.ఎన్నికల నోటిఫికేషన్? రాబోతుందని అభివృద్ధి కార్యక్రమాలు ప్లాన్ చేసుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మొత్తం సంపదను దోచుకుని తిన్నదని విమర్శలు చేశారు. గత ప్రభుత్వం ఆరు వేల స్కూల్స్ మూసి వేసిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు వేశామని గుర్తు చేశారు. "ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌లో మార్పులు చేర్పులు ఉంటాయి. ఇది ప్రజలకు మంచి చేకూర్చేలా ఉంటుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్లకు ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం కడుతుందని అంటే వద్దని చెప్పింది. అప్పుడు ఓఆర్‌ఆర్ కడితేనే హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. ఇప్పుడు ఆర్‌ఆర్‌ఆర్‌ను కడితే పూర్తిగా తెలంగాణ స్వరూపమే మారిపోతుంది. రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే ప్రజలు గెలిపిస్తారు. రాహుల్ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసింది.అని అన్నారు.

**లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఒక్క సీటూ రాదు**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని చెప్పారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు అందిస్తున్నామన్నారు. గ్రూప్-1, డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చామని.. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. యాదగిరిగుట్ట దేవస్థానం నిర్మాణంపై విచారణ చేయిస్తామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణం విషయంలో మార్పులు, చేర్పులు ఉంటాయన్నారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా దాన్ని పూర్తిచేస్తామని చెప్పారు. భువనగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "భారాస ప్రతిష్ఠ దిగజారింది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ (ఐఅఖీ) రాలేదు. ఆ పార్టీ ఖాళీ అయింది. లోక్‌సభ ఎన్నికల్లో వారికి ఒక్క సీటూ రాదు. రాష్ట్రంలో 13-14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది. భారాస నేతలే మమ్మల్ని అభినందిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మరింత శ్రమించాలి. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసింది. తెలంగాణ నుంచి ఆయన పోటీ చేస్తే ప్రజలు కచ్చితంగా గెలిపిస్తారు" అని కోమటిరెడ్డి అన్నారు.

## ఆళ్లగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

సరికి మరి డ్రైవర్‌ను నిద్ర మత్తు ఆవహించిందో లేదంటే అతి వేగం కారణంగానో ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఇక మృతులంతా హైదరాబాద్‌లోని ఆల్వాల్‌లోని వెస్ట్ వెంకటాపురానికి చెందిన రవికుమార్, లక్ష్మి, సాయికిరణ్, ఉదయ్ కిరణ్, కావ్య శ్రీగా గుర్తించారు. వీరిలో బాలకిరణ్, కావ్యలకు ఫిబ్రవరి 29న తెనాలిలోపెళ్ళైంది. ఈ నెల 3న షామీర్‌పేటలో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. లక్ష్మి, రవికుమార్ వచ్చేసి.. బాలకిరణ్ తల్లిదండ్రులు. రిసెప్షన్ వేడుకలు ముగిసిన వెంటనే స్విఫ్ట్ కారులో తిరుమల దైవదర్శనానికి వెళ్లినట్టుగా తెలుస్తోంది. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. వీరంతా తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి నిద్రమత్తు కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిస్తున్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులతో పాటు మరో ముగ్గురు చెందారు. సికింద్రాబాద్లోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతానికి చెందిన మంత్రి రవీందర్ తన కుటుంబంతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. కారులో రవీందర్ తోపాటు అతడి భార్య లక్ష్మి, కుమారుడు బాల కిరణ్, కోడలు కావ్య, మరో కుమారుడు ఉదయ్ కిరణ్ ఉన్నారు. వీరిలోనే ఒకరు కార్ డ్రైవ్ చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. తెల్లవారుజాము కావడంతో నిద్ర మత్తులోకి జారుకోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. గత నెల 29న బాలకిరణకు కావ్య తో గుంటూరు జిల్లా తెనాలిలో వివాహం జరిపించారు. ఈ నెల మూడో తేదీన శామీర్పేటలో ఘనంగా రిసెప్షన్ కూడా పూర్తి చేశారు. నాలుగో తేదీన నూతన దంపతులతో కలిసి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వెళ్లారు. తిరిగి ప్రయాణం అవుతున్న క్రమంలోనే ఈ ప్రమాదం సంభవించింది. కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదంలో మృతి చెందడంతో వీరు వివరాలను తెలుసుకోవడానికి పోలీసులకు కొంత సమయం పట్టింది. వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు, ఐడి కార్డు వివరాలను బట్టి వీరిని పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నిండు నూరేళ్లు కలిసి మెలగాల్సిన నూతన జంట.. పెళ్లి జరిగిన పది రోజులు కూడా కలిసి జీవించలేకపోయారంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించనున్న ఎన్డీఎస్ఏ కమిటీ

## కమిటీ నివేదిక ఇచ్చాకే మరమ్మత్తులపై చర్యలు

## త్వరగా ప్రాజెక్ట్ అందుబాటులోకి రావాలని కోరుకుంటున్నాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**



మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులకు సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అయితే ఎన్డీఎస్ఏ కమిటీ రిపోర్ట్ వచ్చేవరకు ఎలాంటి రిపేర్లు చేయబోమన్నారు. వారు ఇచ్చే నివేదిక ఆధారంగానే మరమ్మత్తులు చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకే ఎన్డీఎస్ఏ కమిటీ పర్యటిస్తుందని తెలిపారు. గురువార్ ఉదయం మెడిగడ్డ, అనంతరం అన్నారం, రాత్రి రామగుండం ,మార్చి8న సుంధిల్ల బ్యారేజ్‌లను కమిటీ సందర్శిస్తుందని అన్నారు. కమిటీకి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం వద్ద ఉన్న అన్ని డాక్యుమెంట్స్ కమిటీకి ఇవ్వాలని కోరారు. ఎవరైనా కమిటీ కి సహకారం ఇవ్వకపోతే, డాక్యుమెంట్స్ దాచితే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బ్యారేజి డ్యామేజ్‌కి కమిటీ రీజన్స్ చెప్పాలన్నారు. సమస్యకు కారణం ఎవరు అనేది అడిగామని.. వర్షాలు రాకముందే ఎలాంటి స్టెప్స్ తీసుకోవాలో చెప్పాలన్నారు. టెస్టుల కోసం ప్రపంచంలో అత్యాధునిక టెక్నాలజీ వాడాలని కమిటీకి సుచించామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. రిపేర్ చేసిన తరవాత మేడిగడ్డ మళ్ళీ అందుబాటులోకి వస్తే రాష్ట్రాని మంచిదన్నారు. వర్షాకాలంకు ముందే అందుబాటులోకి ఇంకా మంచిదని చెప్పారు. నాగేందర్ ఆధ్వర్యంలో అయ్యర్ కమిటీ పర్యటిస్తుందన్నారు. ప్రాథమిక రిపోర్ట్ రాగానే తప్పులు ఉంటే నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకుంటామని చెప్పారు ఉత్తమ్. ఎల్ అండ్ టీ రాష్ట్రంలో అనేక వ్యాపారాలు చేస్తోంది. తాము చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నాం. నిర్మాణ సంస్థకు భాధ్యత ఉండాలి . జుడిష్యల్ ఎంక్వైరీపై త్వరలోనే ముందడుగు ఉంటుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# పసుపు రైతులకు మంచి రోజులు

## ఎగుమతులు పెంచేలా చర్యలు: ఎంపి

**నిజామాబాద్,మార్చి6 (ప్రజామంటలు):** పసుపు రైతులకు ముమ్ముందు మంచి మద్దతు ధరలు వస్తాయని బీజేపీ ఎంపీ అర్వింద్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనకు మంచి మిత్రుడని బీజేపీ ఎంపీ అర్వింద్ అన్నారు. ఇవాళ నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డును సందర్శించి పసుపు రైతులతో మాట్లాడారు. ఇవాళ పసుపు చిన్న లాట్‌కు రూ. 17,011 ధర రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. నిజామాబాలో పసుపు ధరలు రికార్డ్స్ బ్రేక్ చేస్తున్నాయన్నారు. రైతుల కోరిక మేరకు పసుపు బోర్డును పీఎం మోదీ ఏర్పాటు చేశారన్నారు. రాబోయే రోజుల్లో పసుపు ఎగుమతులు పెంచుతామన్నారు. పసుపు బోర్డుకు ప్రధాని మోదీ పెద్ద టార్గట్ విధించార, ప్రస్తుతం ఉన్న ఎగుమతులను 400 శాతం పెంచాలని సూచించారన్నారు. ఇప్పుడు రూ.1600 కోట్ల పంట ఎగుమతులు అవుతున్నాయని, 2030 వరకు రూ. 6400 కోట్లకు పెంచాలని మోదీ టార్గెట్ పెట్టారన్నారు. దానికి తగ్గట్టుగానే బోర్డ్ పనిచేస్తదని, అందుకనుగుణంగా ఇక్కడ అభివృద్ధి జరుగుతుందన్నారు. పసుపు సంబంధ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు. కొత్తగా వచ్చే ఇండస్ట్రీస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. గుజరాత్ మాదిరిగా తెలంగాణ అభివృద్ధి చెందాలంటూ రేవంత్ కోరుకోవడంలో తప్పులేదని, కానీ దానికి తగ్గట్టుగా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. వేల్పూరులో ఉన్న 42 ఎకరాల భూమిని వెంటనే పసుపు బోర్డుకు అప్పగించాలని కోరారు.



# గంజాయి మొక్కలు పెంచుతున్న రైతు అరెస్ట్

**రంగారెడ్డి,మార్చి6 (ప్రజామంటలు):** పంట చేనులో గంజాయి సాగు చేస్తున్న ఘటనలు ఈమధ్య ఎక్కువవుతున్నాయి. ఇటీవల వారాసిగూడలోని తన ఇంట్లోనే ఓ సాఫ్ట్ వేర్ ఎంప్లాయి గంజాయి మొక్కలు పెంచుతూ పోలీసులకు పట్టుబడిన సంగతి తెలిసిందే.. తాజాగా మొక్కజొన్న చేనులో గంజాయి సాగు చేస్తున్న రైతును సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. శంకర్ పల్లి పరిధిలోని రావులపల్లి కలాన్ గ్రామానికి చెందిన సుధీర్ అనే రైతు తన వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తించింది సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు. వందల సంఖ్యలో గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్న పోలీసులు రైతు సుధీర్ ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మరోసారి బెయిల్ పిటిషన్ వేసిన శివ బాలకృష్ణ

## ఏసీబీ కోర్టులో కేసు దాఖలు

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**



ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన కేసులో అరెస్ట్ అయిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఏసీబీ కోర్టులో మరోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటికే ఒకసారి బెయిల్ ను ఏసీబీ కోర్టు విడుదల చేసింది. కస్టడీ కూడా ముగిసినందుకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ లో బాలకృష్ణ కోర్టును కోరారు. బెయిల్ పిటిషన్ పై ఏసీబీ కౌంటర్ దాఖలు చేయనుంది. ప్రస్తుతం శివ బాలకృష్ణ చంచల్ గూడ జైల్ లో ఉన్నారు. పెద్దఎత్తున అక్రమాస్తులను కూడబెడుతూ హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఈ కేసులో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ రంగంలోకి దిగింది. శివబాలకృష్ణ కేసు వివరాలు ఇవ్వాలని ఏసీబీని కోరింది. కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాల వివరాలను ఇవ్వాలని ఏసీబీని ఈడీ సూచించింది. శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసులో ఏసీబీ దర్యాప్తులో అందరూ ఆశ్చర్యపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. రూ.250 కోట్ల విలువైన స్థిర, చరాస్తులను పోగుచేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇందులో బినామీల పేరిటే 214 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అత్యధికంగా జనగామ జిల్లాలో 102 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 39, సిద్దిపేట జిల్లాలో 7, యాదాద్రి జిల్లాలో 66 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు విచారణలో తేలింది. శివబాలకృష్ణ పేరిట మొత్తం 29 ఇళ్ల స్థలాలు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయనగరంలో కూడా స్థలాలు ఉన్నట్లు కనుక్కున్నారు. ప్రస్తుతం శివ బాలకృష్ణ నివాసముంటున్న విల్లాతో పాటు హైదరాబాద్‌లో 4 అలాగే రంగారెడ్డి జిల్లాలో 3 బహుళ అంతస్తుల భవనాల్లో ప్లాట్లు ఉన్నట్టు విచారణలో బయటపడింది. దీంతో కేసు దర్యాప్తును ఏసీబీ ముమ్మరం చేసింది.

# ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా సబిత ధర్నా

**రంగారెడ్డి,మార్చి6 (ప్రజామంటలు):**

ఎల్ఆర్ఎస్ పథకాన్ని ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశం మేరకు ప్రతి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏం మాట్లాడింది.. ఇప్పుడ ఏం మాట్లాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీతక్క ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టొద్దని కోర్టులో కేసు వేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజల రక్తాన్ని పిలుస్తున్నారని మండిపడ్డారు. ప్రజల తరపున తాము ఉండి పోరాటం చేస్తామని.. ఎవరు ఒక రూపాయి కూడా కట్టకూడదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుషులతో సమానంగా పోటీపడుతున్న మహిళలు

## మాతృస్వామ్య వ్యవస్థలో తల్లికి అపూర్వ గౌరవం : బిట్స్ మహిళా దినోత్సవంలో గవర్నర్ తమిళసై

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**



ఈ రోజుల్లో పురుష లతో సమానంగా మహిళలు పోటీపడు తున్నారని తెలంగాణ గవర్నర్ తమిళ సై అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్ లో రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, మహిళా అధికారులు, పోలీసు విభాగాలకు చెందిన ఇతర సిబ్బంది సదస్సుకు హాజరై కుటుంబం సమాజంలో మహిళల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ మాట్లాడుతూ.. భారతదేశం శతాబ్దాల తరబడి అనుసరించిన మాతృస్వామ్య వ్యవస్థను గుర్తు చేస్తూ దానిని కొనియాడారు. ఒక మహిళగా జన్మించడం చాలా అదృష్టమని అభిప్రాయపడ్డారు. ఒక పురుషుని జీవితంలో తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలు గా స్త్రీలు బహుళ పాత్రలు పోషిస్తారు కాబట్టి పురుషులు వారి జీవితంలో మహిళలు లేకుండా మనుగడ సాగించలేరని అన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, ఏదైనా సాధించగలరని అన్నారు. తన విద్య మరియు వృత్తిపరమైన ఎదుగుదలలో, ప్రజా సేవా రంగంలో ప్రవేశించి గవర్నర్ పదవి వరకూ చేరుకోవడంలో పడిన కృషిని పేర్కొన్నారు. తన కుటుంబం నుండి తనకు లభించిన సహకారాన్ని ఆమె వివరించారు. వారి జీవితంలో ఎదుర్కొన్న రంగు, ఎత్తు వంటి రకరకాల వివక్షలను, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమించిన తీరును వివరించారు. మహిళా అధికారు లందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలు డాక్టరు, న్యాయవాదులుగా, పాధ్యాయులుగా మాత్రమే కాక పోలీసు అధికారులుగా కూడా సమర్థవంతంగా పని చేయగలరని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు మహిళా పోలీసు అధికారులు అనేక రకాల విధులను నిర్వహించగలరని గవర్నర్ పేర్కొన్నారు. మహిళా అధికారు లందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని సూచించారు. మహిళలు తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా తమ గళాన్ని వినిపించిన వక్తలందరినీ అభినందించారు. మహిళా అధికారులు , సిబ్బంది పురుషుల కంటే తక్కువ కాదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలు, గురువు అని, తల్లి ద్వారానే ప్రతీ ఒక్కరూ ప్రపంచానికి పరిచయం అవుతారు అని, సమాజాన్ని అర్థం చేసుకుంటా రని పేర్కొన్నారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ కాబట్టి ఏదైనా సాధించగలరని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో వేల మంది మహిళలు సమర్థవంతంగా పని చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహిళా అధికారులందరూ తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

# తొలిదశలో స్థలం ఉన్నవారికే ఆర్థిక సాయం

## భద్రాచలంలో 11న సిఎం చేతుల మీదుగా ఇళ్ల పథకం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు. బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.



# 8న దీక్షకు అనుమతివ్వండి: కవిత

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**

ఈ నెల 8వ తేదీన తలపెట్టిన భారత జాగృతి దీక్షకు అనుమతి ఇవ్వాలని డీజీపీ రవి గుప్తాకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నియామకాల్లో జీవో 3 వల్ల మహిళలకు రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్సీ కవిత ఎల్లుండి దీక్ష తలపెట్టారు. ఈ దీక్షకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. ఇంకా అనుమతి ఇవ్వలేదు. ఈ క్రమంలో డీజీపీ రవి గుప్తాతో ఎమ్మెల్సీ కవిత ఫోన్‌లో మాట్లాడారు. ఇది చాలా ముఖ్యమైన దీక్ష అని, దీంతో జీవో 3 వల్ల జరిగే నష్టాన్ని తెలియజేసే అవసరం ఉందన్నారు కవిత. శాంతియుతంగానే తాము దీక్ష చేపడుతామని డీజీపీకి కవిత తెలిపారు.

# పెళ్లికి ముందే యువతి ఆత్మహత్య

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకున్న ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన విద్యాశ్రీ (23) గచ్చిబౌలిలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ఐటీ కంపెనీలో పనిచేస్తోంది. మార్చి 17న ఆమెకు వివాహం చేయాలని పెద్దలు నిర్ణయించారు. గురువారం ప్రీ వెడ్డింగ్ షూట్‌కు వెళ్లాల్సి ఉండగా.. హాస్టల్‌లోని బాత్‌రూమ్‌లో షవర్ రాడ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లహరి ఎసి బస్సుల్లో 10శాతం రాయితీ

## ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వెల్లడి

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**

సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. లహరి ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సుల్లో బెర్తులపై 10 శాతం రాయితీని ప్రకటించింది. ఈ సర్వీసులు తిరిగే అన్ని రూట్లలోనూ ఈ రాయితీ వర్తిస్తుందని సంస్థ ఎండీ సజ్జనార్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ఏప్రిల్ 30 వరకు డిస్కౌంట్ అమల్లో ఉంటుందని తెలిపారు. లహరి ఏసీ స్లీపర్ బస్సులు హైదరాబాద్ నుంచి చెన్నై, తిరుపతి, విశాఖపట్నం, బెంగళూరు రూట్లలో నడుస్తుండగా.. లహరి ఏసీ స్లీపర్ కమ్ సీటర్ సర్వీసులు హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌కు, గోదావరిఖని – బెంగళూరు, కరీంనగర్ – బెంగళూరు, నిజామాబాద్ – తిరుపతి, నిజామాబాద్ – బెంగళూరు, వరంగల్ – బెంగళూరు రూట్లలో అందుబాటులో ఉన్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**

ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పోటీ చేయనున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రకటించారు. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తామని తెలిపారు. మొత్తం ఓట్లు 1445 మంది ఉండగా, బీఆర్ఎస్ తరపున పార్టీ బీ ఫారం మీద గెలిచింది 1006 మంది అని పేర్కొన్నారు. వివిధ కారణాల చేత అనర్హత వేటు, మరణించిన వారు పోగా 850 పై చిలుకు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ వారేనని తెలిపారు. దీంతో స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలసికట్టుగా కృషిచేద్దాం అని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సిఎంను కలిసిన టిశాట్ సిఇవో

**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):**

తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ శాటిలైట్ టీవీ (టీ శాట్) సీఈవోగా నియమించినందుకు.. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ లోని సీఎంను ఆయన నివాసంలో కలిశారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని.. విద్యార్థులకు కావాల్సిన సమాచారాన్ని మరింత నాణ్యతతో అందించటానికి కృషి చేయనున్నట్లు స్పష్టం చేశారు. టీశాట్ కొత్త సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు . కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించటానికి ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు.

# పట్టపగలే ఇళ్లల్లో దొంగల దోపిడీ

**మేడ్చల్ మల్కాజిగిరి,మార్చి6 (ప్రజామంటలు):**

జిల్లాలో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు. గత కొన్ని రోజులుగా తాళం వేసి ఉన్న ఇండ్లు టార్గెట్ గా చేసుకొని దోపిడీకి పాల్పడుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు విల్లాల్లో బుధవారం దొంగలు బీభత్సం సృష్టించారు. సీతారాం హోమ్స్ లోని రెండు విల్లాల్లో ఇంటి తాళాలు పగల కొట్టి.. 2 తులాల వెండి, రూ. 8వేల నగదుతో పాటు లాకర్ ను దుండగులు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇంటి యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజీ ఆధారంగా దొంగలను పట్టుకునే పనిలో బాచుపల్లి పోలీసులు పడ్డారు.

**రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో హైదరాబాద్ వాసి మృతి**
**– మృతదేహం తెప్పించాలని కుటుంబసభ్యుల విజ్ఞప్తి**

ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ గతంలోనే విదేశాంగ శాఖకు లేఖ రాశారు. అంతలోనే ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం అధికారులు కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. మరోవైపు మహ్మద్ అఫ్సాన్ మృతదేహాన్ని హైదరాబాద్‌కు తీసుకొచ్చేందుకు సాయం కోసం అతడి కుటుంబం ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీని సంప్రదించింది.అఫ్సాన్ మృతిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ కూడా స్పందించారు. మృతుడు అఫ్సాన్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న యువకులను రప్పించాలని ఆయన తన ట్వీట్‌లో విజ్ఞప్తి చేశారు.

**ప్రజల్లో ఉన్నప్పుడు మాటలు జారొద్దు**
**– రాహుల్‌కు ఈసీ సూచన**

నవంబర్ 23న ఈసీ నోటీసులు ఇచ్చింది. ఢిల్లీ హైకోర్టు సైతం రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేసింది. నోటీసులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈనేపథ్యంలో ఈసీ తాజాగా సూచనలు చేసింది. ప్రజాక్షేత్రంలో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని పేర్కొంది. గతంలో నోటీసులు అందుకున్న స్టార్ క్యాంపెయినర్లు, అభ్యర్థులు ఎన్నికల నియామవళి ఉల్లంఘనకు మళ్లీ పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని ఈసీ హెచ్చరించింది.



# కార్మెల్ స్కూల్లో కలిసిలర్ ప్రోగ్రాం

**ఎల్కతుర్తి మార్చ్ 06 (ప్రజామంటలు):**

ఎల్కతుర్తి మండలంలోని కార్మెల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ సిస్టర్ జియో ఫిలిప్ కార్మెల్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లెస్సల్ లోకల్ మేనేజర్ సిస్టర్ వినీత విచారణ గురువు ఫాదర్ నవీన్ మాచర్ల పేరెంట్స్ కె. అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మాధవి మమత సరిత కవిత స్వర్ణలత శిరీష, మానస, విజయలక్ష్మి, అర్చన, శ్రీలక్ష్మి, శిరీష, శ్రీకాంత్, జయరాజ్, ఆనంద్, శ్రీకాంత్, రక్షిత్, జీవన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీదర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా



**మెట్ పల్లి మార్చ్ 06 (ప్రజామంటలు):**

మంత్రి శ్రీదర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తిరిగి స్వంత గూటికి చేరారు. బుధవారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు జువ్వాడి నరసింహారావు కొమిరెడ్డి కరం చంద్ ఆధ్వర్యంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీదర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

# జగిత్యాల పురపాలక సంఘం మార్చి-2024 మాసము సర్వసభ్య సమావేశం



**జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):**

తేది: 6-03-2024 బుధవారము జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీమతి అడువాల జ్యోతి అధ్యక్షతన మార్చి-2024 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశములో చైర్ పర్సన్ మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి తో ముందుకు వెళ్తామని ప్రజలు అందరూ సహకరించాలని కొరినారు. జగిత్యాల పట్టణములో పారిశుధ్యము మెరుగు పరుచుటకు 12 కొత్త ఆటోలు కొనుగోలుకు 120 లక్షలు, పారిశుధ్య నిర్వహణ, నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ కార్మికుల కొనసాగింపు, రాబోవు వేసవి కాలము దృష్ట్యా నీటి సమస్యలు రాకుండా ఏర్పాట్లకు 42 లక్షలు, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భముగా మున్సిపల్ తరపున ఘనముగా నిర్వహించుటకు కౌన్సిల్ ఆమోదించడం జరిగినది. ఇట్టి సమావేశములో (14) అజెండా అంశములు ప్రవేశ పెట్టగా కౌన్సిల్ ఆమోదము తెలిపినది. పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించడము జరిగినది. ఇట్టి సమావేశము లో గౌరవ కౌన్సిల్ సభ్యులు మునిసిపల్ కమీషనర్ పి. అనిల్ బాబు, మునిసిపల్ ఇంజనీర్ ఆర్.యాదగిరి, టి.పి.ఓ. శ్రీనివాస్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్ తేజ, జె.ఏ.ఓ. గణేష్, మునిసిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు

**జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):**

పట్టణంలోని అరవింద్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. 7వ తేదీ గురువారం ఉదయం 11-12 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం శివపార్వతుల సేవ ఊరేగింపు 8 వ తేదీ శుక్రవారం శివరాత్రి సందర్భంగా శివలింగంనకు భక్తుల స్వహస్థాలచే పాలాభిషేకం నిర్వహించబడును. సంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో బిల్వపత్ర సమర్పణ నిర్వహించబడును.

# ఐదు మాడ్యూల్స్.. రెండు వాహక నౌకలు..

లక్ష్యంగా పెట్టుకున్నట్లు గతంలో తెలిపారు. తాజాగా దీని గురించిన మరిన్ని వివరాలను వెల్లడించారు.చంద్రయాన్-4లో ప్రొపల్షన్, డిసెండర్, అసెండర్, ట్రాన్స్‌ఫర్, రీ-ఎంట్రీ అనే ఐదు మాడ్యూల్స్ ఉంటాయి.ప్రొపల్షన్ మాడ్యూల్‌లో చంద్రయాన్-3లో మాదిరే భూకక్ష్య నుంచి జాబిల్లి కక్ష్యలోకి వెళ్లే సమయంలో చంద్రయాన్-4కు ఇది మార్గనిర్దేశం చేస్తుంది.డిసెండర్ మాడ్యూల్‌లో ల్యాండర్ చంద్రుడిపై దిగడంలో ఇది కీలకంగా వ్యవహరిస్తుంది.అసెండర్ మాడ్యూల్‌లో జాబిల్లిపై రాళ్లు, మట్టి నమూనాలను రోవర్ సేకరించిన తర్వాత వాటిని ల్యాండర్ నుంచి భూ కక్ష్యలోకి తీసుకువస్తుంది.ట్రాన్స్‌ఫర్ మాడ్యూల్‌లో చంద్రుడి కక్ష్య నుంచి అసెండర్ మాడ్యూల్‌ను భూమి పైకి పంపుతుంది.రీ-ఎంట్రీ మాడ్యూల్‌లో ప్రాజెక్టులో ఈ మాడ్యూల్ కీలకంగా వ్యవహరిస్తుంది. కాప్స్యూల్ ఆకారంలో ఉండే ఇందులోనే నమూనాలు ఉంటాయి.మొదటి మూడు మాడ్యుల్స్‌ను ఇస్రో భారీ అంతరిక్ష వాహక నౌక ఎల్‌వీఎం-3 ద్వారా పంపనున్నారు. మిగిలిన రెండింటిని పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ తీసుకెళుతుందని సోమనాథ్ తెలిపారు. అయితే, వీటిలో ముందుగా ఏది ప్రయోగిస్తారనేది వెల్లడించలేదు. గతంలో ప్రకటించిన వివరాల ప్రకారం.. చంద్రయాన్-4లో 90 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద ల్యాండర్ దిగుతుంది. ఇందులో 350 కేజీల బరువున్న రోవర్‌ను (చంద్రయాన్-3లో రోవర్ బరువు 30 కేజీలు) పంపనున్నారు. ఇది కిలోమీటరు మేర చంద్రుడిపై తిరుగాడుతుంది.

# కుటుంబపెద్ద బాధ్యత ఇలాగే ఉంటుందా ?

భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలను ప్రయోగిస్తారో ఊహించలేం. ఆయన ఎక్కడి రోటిపాట అక్కడ పాడుతున్నారు. ఇప్పుడు కొత్త నినాదం ఎత్తుకున్నారు. ప్రజలంతా నా కుటుంబం అంటున్నారు. మంచిదే.. మరి ప్రజల బాధలు వినాల్సిన పాలకుడిగా మోదీ ఆ పని చేయడం లేదు. కేవలం తాను చేసిన గొప్పలను గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో రెండ్రోజుల పర్యటనలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారు. కాళేశ్వరంపై కేంద్రం చర్యలు తీసుకోదు. తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించి బిఆర్ఎస్‌కు ప్రాణం పోసే ప్రయత్నం చేశారు. గతంలో కాళేశ్వరం బిఆర్ఎస్‌కు ఎటిఎం అన్న మోదీ ఏనాడూ అవినీతిపై చర్యలు తీసుకోలేదు. కేవలం 370 ఆర్టికల్, అయోధ్యను చూపి సమస్యలు పరిష్కరించానని, ఇది మోడీ గ్యారెంటీ అంటూ ఊదరగొట్టారు. ఈ రెండు కూడా ప్రజలకు కూడు పెట్టేవి కావు. మోడీ చేస్తున్న రాజకీయ విన్యాసాలు ఎక్కువ కాలం పనిచేయవని గుర్తించాలి. ప్రజలు ప్రధానంగా ధరలతో సతమతం అవుతు న్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయి. జిఎస్టీతో సామాన్యుల నడ్డి విరుగు తోంది. ప్రధానిగా ప్రజల్లో ఈ సమస్యలను ఏనాడు చర్చించడం లేదు. కుటుంబం అంటున్న మోదీ ఇవన్నీ చర్చించాలి. నిత్యం భజన చేస్తున్న వందిమాగధులు ఈ సమస్యలను అధినేత దృష్టికి తీసుకుని వెళ్లడం లేదు. అప్రజాస్వామిక చర్యలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నిక తీరును సుప్రీం తప్పుపట్టింది. దీనికి సమాధానం లేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో బిహార్, జార్ఖండ్‌లో ఈడీ స్వైరవిహారం చేస్తున్నాయి. జెఎంఎం కనుక ఎన్డీఏలో ఉండి ఉంటే ఇప్పుడు ఈడీ దాడులనుంచి సోరేన్‌కు బాధలు ఉండేవి కావు. అందుకే ఇవన్నీ పక్కన పెట్టి తను ఓ అవతార పురుషుడినని చెప్పుకోవడం.. చెప్పించుకోవడం ద్వారా మరోమారు ఎన్నిక కావాలని మోదీ చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే విపక్షాల్లో అనైక్యత లేదు. వారిలో నిబద్దత లేదు. స్వార్థ రాజకీయాల్లో అవి కొట్టు మిట్టాడుతున్నాయి. ప్రజల సమస్యలను బలంగా వినిపించే గళం లేకుండా పోయింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు సర్వశక్తులు ఒడ్డుతున్నా లాభం లేదని తెలుస్తోంది. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే తమ మనుగడ ఏమవుతుందో అని కొన్ని రాజకీయ పార్టీలు భయపడడం, మరి కొన్ని రాజకీయ పార్టీలు ఈ భయంతోనే మోదీ అండదండలకు ప్రయత్నించడం జరుగుతోంది. ఎపిలో జగన్, టిడిపి కూటమి ఇదే కోరుకుంటోంది. మోడీ ప్రాపకం ఉంటే చాలని మోకరిల్లే పరిస్థితికి వచ్చాయి. నిజంగానే మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే అసలు ప్రతిపక్షమే ఉండకపోవచ్చు. కాని ఈ భయం ప్రజల్లో ఏర్పడడం లేదు. కాంగ్రెస్ తదితర పక్షాల తీరు కారణంగానే మోడీ బలోపేతం అవుతున్నారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సాధించలేకపోతోందని వివేచన చేయడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చుకోవడం మాత్రమే కాదు, ఈ ప్రత్యామ్నాయాన్ని నీరుకార్చేందుకు చేసే ప్రయత్నాలను వమ్ము చేసే నాయకత్వం కూడా దేశానికి అవసరం. ఈ లోటు స్పష్టంగా కనపడుతోంది. కేవలం రాహుల్‌ను ముందు పెట్టడం ద్వారా ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగడంలో కాంగ్రెస్ తదితర పక్షాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. వారికి ఏది సమస్యనేది తెలియడం లేదు. ఈ క్రమంలోనే రెండ్రోజుల తెలంగాణ పర్యటనలో మోడీ కేవలం తన వాక్చాతుర్యంతో స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన సమాచారంతో మాట్లాడారని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కొత్త ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ చేసిన ఆరోపణలో రాజకీయం తప్ప నిజాలు లేవనే చెప్పాలి. రాష్ట్రంలో డబ్బు దోచుకొనే పనిలో ఆ పార్టీ బిజీ అయ్యిందని విమర్శించడం ద్వారా తనస్థాయిని ప్రధాని మోదీ తక్కువ చేసుకున్నారు. ఎందుకంటే రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్‌ను ఏమీ చేయలేని అసమర్థ ప్రధానిగా మోడీ పేరు సంపాదించుకున్నారు. ఇది తెలంగాణ పల్లెల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలే చెబుతారు. బిఆర్ఎస్‌తో మోడీ కుమ్మక్కయ్యారని చెబుతారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలపై మోదీ పాలనలో సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్‌స్ట్రైక్స్ ఉంటాయని హెచ్చరించడం ద్వారా బెదిరింపు రాజకీయాలకు పాల్పడ్డారనే చెప్పాలి. తెలంగాణతో పాటు దేశంలోని ప్రజలంతా మూడోసారి బీజేపీకి పట్టం కట్టాలని, 400 ఎంపీ సీట్లు గెలిపించాలని కోరారు. అలా చేయాలంటే ప్రజలు ఏం కోరుకుంటున్నారో మోడీ గుర్తించాలి. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలపై మోదీ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అవినీతిని బట్టబయలు చేస్తుండటం తో ఆ పార్టీ తనపై విమర్శలు చేస్తున్నదని వెల్లడించారు. అవినీతి విషయంలో ఎన్ని చర్యలు తసీఉకున్నా ఎవరికీ అభ్యంతరం లేదు. అంత ఖచ్చితంగా ఉండివుంటే కెసిఆర్, జగన్‌ల అవినీతిపై ఎందుకు ఉపేక్షిస్తున్నారో బహిరంగ ప్రకటన చేయాలి. తనకు కుటుంబం లేదంటూనే ఇండియా కూటమి తనపై అనైతిక యుద్ధానికి దిగుతున్నదని చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తి మోదీ కుటుంబ సభ్యుడేనని, తనను ప్రజలంతా తమ కుటుంబసభ్యునిగా భావిస్తున్నారని అన్నారు. ప్రజలపై అంతగా ప్రేమ ఉంటే వారి సమస్యలు వినాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకోవాలి. పరిష్కారం చూపాలి. వారసత్వ రాజకీయ పార్టీలకు మోదీ భయం పట్టుకున్నదని పదేపదే చెప్పి ప్రజలను నమ్మించ లేరు. దేశాన్ని మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతానని, ఇది తన గ్యారెంటీ అని వెల్లడించారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా అవుతుందని అన్నారు. నిజంగా ఇంతగా అభివృద్ధి చెందితే ప్రజలు ఎందుకు అథఃపాతాళంలోకి తొక్కబడుతున్నారో మోడీ చెప్పాలి. ఎందుకు బతికి బట్టలేక పోతున్నారో చెప్పాలి. ఎందుకు తిండికి కూడా కష్టపడుతున్నారో చెప్పాలి. పెరుగుతున్న ధరలను ఎలా కంట్రోల్ చేస్తారో చెప్పాలి. పెరుగుతున్న ఔషధ ధరలను ఎవరు నియంత్రిస్తారో చెప్పాలి. ఇవన్నీ చెప్పి, ప్రధానిగా చర్యలు తీసుకుని ఉంటే మోడీ తప్పకుండా ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యుడు అవుతారు.

## వేడెక్కుతున్న నల్లగొండ రాజకీయం

**బిఆర్ఎస్‌లో కనిపించని దూకుడు**

**రెండు ఎంపి సీట్లను గెలుస్తామంటున్న కాంగ్రెస్**



**నల్లగొండ, మార్చి 6 (ప్రజామంటలు):** ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సూర్యాపేటలో మాత్రమే బిఆర్ఎస్ నెగ్గింది. అక్కడా ఆనాటి మంత్రి జగదీశ్ రెడ్డి ఒక్కరే గెలిచారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాని బిఆర్ఎస్ నేతలు ఎవరూ పెద్దా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. అసెంబ్లీ ఫలితాల తర్వాత పార్లమెంటుకు సై అన్న నేతలు ఇప్పుడు సైలెంట్ అయ్యారు. ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమే అన్న మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొడుకు పోటీకి ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారని సమాచారం. ఇదే సందర్భంలో గుత్తా దూకుడును అడ్డుకునే ప్రయత్నాలు సొంత పార్టీలోనే మొదలయ్యాయి. మరో వర్గం చెక్ పెట్టే ప్రయత్నం చేసిందన్న టాక్ వినిపిస్తోంది. ఎంపీ టికెట్ రాజకీయాలతో ఆ నేతల మధ్య గ్యాప్ మరింత పెరిగిందని అంటున్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటానన్న ఆ నేత.. పోటీపై పునరాలోచనలో పడ్డారు. ఇపుడు పార్టీ అధిష్టానంపై ఆ నేత అసంతృప్తితో ఉన్నారా.. లేక పోటీ చేస్తే గెలవమనే భయంతో ఉన్నారా అన్నది చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికలో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాలకు పదును పెడుతోంది. గులాబీ దళపతి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను కేవలం సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. దీంతో ఈసారి నల్గొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయడం బీఆర్ఎస్‌కు సవాల్ గా మారింది. కృష్ణా జలాలపై కాంగ్రెస్‌ను ఏకిపారేసేందుకు నల్లగొండలో కెసిఆర్ సభ పెట్టినా పెద్దగా ఫలితం ఇవ్వలేదు. అయితే తన కొడుకును రాజకీయ రంగ ప్రవేశం చేయించాలని భావించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ, మునుగోడుల నుండి తనయుడి పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా అమిత్ వ్యవహరించాడు. పార్లమెంట్ ఎన్నికల్లో తనయుడు పొలిటికల్ ఎంట్రీకి గుత్తా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటు గుత్తా సుఖేందర్‌రెడ్డి.. అటు అమిత్ కూడా.. నల్లగొండ ఎంపీగా పోటీ చేయడానికి తాను సిద్ధమంటూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బహిరంగంగానే ప్రకటించారు. ఇదే అదనుగా సుఖేందర్ రెడ్డితో ఉన్న పాత వైరానికి కొందరు నేతలు కొత్త పదును పెట్టారని అంటున్నారు. ఇందులో భాగంగానే నల్లగొండ నుండి పోటీకి కొందరు మాజీల పేర్లను తెరపైకి తీసుకు వచ్చిందట. ఇదంతా అమిత్‌కు టికెట్ రాకుండా చెక్ పెట్టేందుకేనని పార్టీలో టాక్. నల్లగొండ, భువనగిరిలో ఎక్కడ టికెట్ ఇచ్చినా పోటీకి సిద్ధమేనని గుత్తా చెప్పారు. తమకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యేలంతా జట్టు కట్టినందున ఇలాంటి పరిస్థితుల్లో పోటీ చేయడం కంటే.. కామ్‌గా ఉండటమే గౌరవప్రదమని గుత్తా భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో తాజాగా పార్లమెంటుకు పోటీపై గుత్తా పునరాలోచనలో పడ్డారట. కుమారుడి పొలిటికల్ ఎంట్రీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న సుఖేందర్ రెడ్డి ఆశలపై.. సొంత పార్టీ నేతలే నీళ్లు చల్లడాన్ని గుత్తా జీర్ణించుకోలేక పోతున్నారని అంటున్నారు. ప్రస్తుతం పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తాను పోటీకి సిద్ధమైతే సహకరించాల్సింది పోయి.. వ్యతిరేకించడం ఏంటని గుత్తా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సమాచారం. తమను ఉద్దేశ్యపూర్వకంగా వ్యతిరేకిస్తున్న వారితో మాట్లాడి సమన్వయం చేయాల్సిన పార్టీ పెద్దలు కూడా మిన్నుకుండడం పట్ల గుత్తా ఫ్యామిలీ అసంతృప్తితో ఉందని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంటు ఎన్నికలకు కూడా దూకుడు పెంచుతోంది. అయితే బీఆర్ఎస్ లో మాత్రం టికెట్ల గోలతో నేతల మధ్య కోల్డ్ వార్ పిక్ స్టేజికి వెళ్తోందట. దీంతో పార్టీ క్యాడర్ ఆందోళన చెందుతుంది. కాంగ్రెస్ మాత్రం రంగం సిద్దం చేసుకుంది. భువనగిరి, నల్లగొండల్లో పాగా వేస్తామని అంటున్నారు.

## మారుతున్న జాతీయ రాజకీయ సమీకరణాలు

**బిజెపికి చేరువవుతున్న అనేకమంది నేతలు**

**పొత్తుల కోసం విపక్షాలతో రాజీపడుతున్న కాంగ్రెస్**

**రాహుల్ పోటీపై కానరాని స్పష్టత**

**తెలంగాణలో పోటీకి నేతల యత్నాలు**



**న్యూఢిల్లీ, మార్చి 6 (ప్రజామంటలు):** లోక్‌సభ ఎన్నికల వేళ దేశంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతు న్నాయి.. ప్రధాన పార్టీలన్నీ దూకుడు పెంచాయి. వరుసగా మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకువెళ్తోంది.. రామమందిర ప్రారంభోత్సవం అనంతరం బీజేపీకి అంతటా అనుకూల పవనాలు వీస్తున్నాయి. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్, పలు పార్టీల నుంచి పలువురు కీలక నేతలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అనేకమంది కాంగ్రెస్ అగ్రనేతలు కూడా కాంగ్రెస్ నుంచి బీజేపీ లోకి వెళ్తారన్న ఊహగానాలు కూడా మొదలయ్యాయి. ఈ తరుణంలో ఇండియా కూటమి కూడా బీజేపీకి గట్టి పోటీ ఇచ్చేందుకు సన్నాహాలను ప్రారంభించింది.. ఒకప్పుడు టికెట్లు ఇచ్చిన గ్రాండ్ ఓల్డ్ పార్టీ.. ఇప్పుడు తీసుకునే స్థాయికి చేరింది. దీనికి నిదర్శనం ఇటీవల ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పలు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలతో జరిగిన చర్చలే.. సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ తో చర్చల అనంతరం 80స్థానాల్లో 17 స్థానాలే ఇచ్చేందుకు ఆయన సుముఖత వ్యక్తంచేశారు.. మిగతా 63 స్థానాల్లో ఎస్పీ పోటీచేయనుంది. ఇక ఢిల్లీలో కూడా ఆప్ 4, కాంగ్రెస్ 3 స్థానాల్లో పోటీకి అంగీకరించాయి. గుజరాత్, హర్యానా, గోవాలో కూడా పోటీచేసే సీట్లపై క్లారిటీ వచ్చింది. అయితే, ఒక్క పశ్చిమ బెంగాల్‌లో మాత్రం పరిస్థితి మరోలా ఉంది.. అసలు కాంగ్రెస్‌కు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సీట్లు ఇచ్చేందుకు నిరాకరించారు.. అంతేకాకుండా.. పొత్తు ఉండదంటూ కూడా ప్రకటించారు.. 2019లో జరిగిన లోక సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథీలో.. స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయిన విషయం తెలిసిందే.. రెండో చోట వయనాడ్ పోటీచేసిన రాహుల్ గాంధీ గెలిచారు.. వాస్తవానికి అమేథీలో రాహుల్ ఓడిపోవడం సంచలనమే.. ఎందుకంటే.. కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది.. దీంతో ఈ సారి రాహుల్ అమేథి నుంచి పోటీచేస్తారా..? లేక వాయనాడ్ నుంచే పోటీచేస్తారా..? అన్న సందిగ్ధంలో కమ్యూనిస్టులు మరో షాకింగ్ న్యూస్ చెప్పారు.. ఇండియా కూటమిలో కొనసాగుతున్న కమ్యూనిస్టులు (ఎల్డీఎఫ్) ఈసారి వయనాడ్ సీటును రాహుల్ గాంధీకి ఇచ్చేది లేదంటూ ప్రకటించారు..

అయితే, రాహుల్ ఎక్కడినుంచి పోటీచేస్తారన్న దానిపై పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకు రాహుల్ గాంధీ మాత్రం పోటీచేస్తే స్థానంపై క్లారిటీ ఇవ్వలేదు.. నార్త్ నుంచి పోటీచేస్తారా..? లేదా సౌత్ నుంచి పోటీచేస్తారా..? లేదా.. గతంలో లాగా రెండు చోట్ల నుంచి పోటీచేస్తారా..? రాహుల్ గాంధీ నిర్ణయం ఎలా ఉంటుందనే విషయాలు తెలియాల్సి ఉంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) ప్రధాన కార్యదర్శి డి రాజా సతీమణి యాని రాజా వాయనాడ్ నుంచి పోటీకి దింపుతున్నట్లు ఎల్‌డిఎఫ్ (లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, కేరళలో అధికార కూటమి) ప్రకటించింది. ఇదిలా ఉంటే, ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ (కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్) కేరళలో రెండు ప్రధాన రాజకీయ కూటములు.. ఈ క్రమంలో కమ్యూనిస్టుల మధ్య సయోధ్య కుదరకపోతే.. రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి తప్పుకోవాల్సి ఉంటుంది. దీంతో రాహుల్ గాంధీ.. కర్ణాటక లేదా తెలంగాణ నుంచి పోటీచేయవచ్చని జాతీయ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది.. అయితే, రాహుల్‌కు కర్ణాటక కంటే..తెలంగాణ నే బెస్ట్ ప్లేస్ అని నాయకత్వం అభిప్రాయపడుతుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, కర్ణాటక, తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిస్థాయి మెజార్టీతో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. అక్కడ సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లను సీఎం, డిప్యూటీ సీఎంలుగా నియమించింది.. తెలంగాణలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కను సీఎం, డిప్యూటీ సీఎంలుగా నియమించింది. ముఖ్యంగా కర్ణాటకలో పార్టీలో విభేధాలు తారాస్థాయికి చేరడం, సఖ్యత లేకపోవడం వల్ల రాహుల్ గాంధీ అక్కడినుంచి పోటీచేయరని.. అందుకే ఆయన తెలంగాణ వైపు చూస్తున్నారని పేర్కొంటున్నారు. ముఖ్యంగా కర్ణాటక నుంచి రాహుల్ గాంధీ పోటీచేస్తే.. గెలుపు అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉందని.. అందుకే తెలంగాణ నుంచి పోటీచేయాలని నాయకత్వం కోరుతోంది. అదికాకుండా.. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ మేనియా కొనసాగుతుండటం కూడా ప్లస్ గా మారింది. అయితే, దేశంలోని పలు రాష్ట్రాల్లో చాలామంది నేతలు బీజేపీ వైపు చూస్తుంటే.. తెలంగాణలో మాత్రం పరిస్థితి భిన్నంగా మారింది.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కి చెందిన నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ లో చేరనున్నట్లు ప్రకటించారు.. దానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న విధానాలు.. ఆరు గ్యారెంటీల అమలు, ప్రాధాన్యం ఇవన్నీ కూడా పార్టీకి కలిసి వచ్చాయి. అంతేకాకుండా.. పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా సోనియా గాంధీ, లేదా రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీచేయాలని ఇప్పటికే తీర్మానం చేశాయి.. ఈ క్రమంలో సోనియాగాంధీ అనూహ్యంగా ప్రత్యక్ష ఎన్నికల నుంచి తప్పుకుని.. రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే, ప్రియాంక గాంధీ అయినా పోటీచేయాలని టీ కాంగ్రెస్ కోరింది. అయితే ఆమె సోనియాగాంధీ సీట్ రాయ్‌బరేలీ నుంచి పోటీచేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో రాహుల్ గాంధీ అయినా.. తెలంగాణ నుంచి పోటీచేయాలని రేవంత్ రెడ్డి కోరుతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి గత నెలలో సోనియా గాంధీని కలిసి ఖమ్మం నుంచి పోటీ చేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా కోరారు. ఖమ్మం లోక్ సభ ప్రాంతం నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉండటం తో.. అక్కడ కాంగ్రెస్ కు తిరుగులేదని తెలిపారు. అయితే, సోనియా గాంధీ, ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, ఈ ఆఫర్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి సున్నితంగా తిరస్కరించడం.. ప్రియాంక గాంధీ సుముఖంగా లేకపోవడంతో.. రాహుల్ గాంధీ పోటీచేయాలని కోరుతున్నారు. ప్రధానంగా.. ఖమ్మం లేదా భువనగిరి నుండి బరిలోకి దింపాలని పార్టీ నాయకత్వం యోచిస్తోంది.. ఇక్కడైతే తిరుగులేదని ఇప్పటికే నివేదికలు అందించారు.



## యాదాద్రి వైభవం అద్భుతం !

**యాదాద్రి, మార్చి 6 (ప్రజామంటలు):** హిరణ్యకశిపుణ్ని నృసింహుడు వధించాక ప్రహ్లాదుడికి సౌజన్యమూర్తిగా, భక్తాభయ వరదుడిగా తన దర్శనాన్ని అనుగ్రహించిన దివ్య సన్నిధే-యాదగిరి క్షేత్రమని పురాణాలు విశ్లేషించాయి. పాంచరాత్ర ఆగమోక్త విధానంలో ఈ క్షేత్రంలో నిత్యోత్సవాలతో మొదలుకొని బ్రహ్మోత్సవాల వరకు నేత్రపర్వంగా కొనసాగుతాయి. ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ విదియనుంచి ద్వాదశి వరకు పదకొండు రోజులపాటు యాదాద్రిలో బ్రహ్మోత్సవ సంరంభం పరిఢవిల్లుతుంది. యాదర్షి తపస్సు చేసిన ఆ గిరి యాదగిరి. సింహాకార గుహాలయంలో గరుడ శిలపై స్వయంభువుగా, నృసింహుడు భక్తానుగ్రహ కారక మూర్తిగా విలసిల్లుతున్నాడు. విశేషమైన జలనిధి కలిగిన ప్రదేశంపై భారీ ఏకశిలాగిరి ఉన్న క్షేత్రమే యాదగిరి. జలం జీవశక్తికి సంకేతం. సంపదకు చిహ్నం. సకల జీవులకు చైతన్యదాయక శక్తిగా నారసింహుడు ఆకృతి దాల్చాడు... జగద్గురువు ఆదిశంకరులు నృసింహుడిని జీవులకు ప్రాణదీప్తిగా దర్శించారు. కాకతీయులు ఈ క్షేత్రాన్ని చాలా అభివృద్ధి చేశారు. శ్రీకృష్ణదేవరాయలు పదిహేనో శతాబ్దంలో ఈ ఆలయాన్ని దర్శించి, భూరి విరాళాలు సమర్పించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. కీసరగుట్టను రాజధానిగా చేసుకుని పరిపాలించిన తూర్పు చాళుక్యరాజు త్రిభువన మల్లుడికి యాదగిరి స్వామి ఆరాధ్య దైవం. యాదగిరి క్షేత్రం ప్రస్తుతం నవ్యకళా సౌందర్యాన్ని సంతరించుకుంది. తెలంగాణ ప్రభుత్వం యాదగిరి ఆలయాన్ని సంపూర్ణంగా పునర్నిర్మించింది. ఆళ్వారుల ముఖ మంటపాలు, నలుదిక్కులా మాడవీధులు, సప్త గోపురాలు, అంతర బాహ్య ప్రాకారాలతో కాకతీయ, చాళుక్య, హోయసాల, పల్లవుల కాలంనాటి శిల్పకళా నైపుణ్యాల్ని మేళవించారు. రుద్రగిరి, దేవగిరి, వేదగిరి, ప్రసన్నగిరిగా వినుతికెక్కిన యాదగిరి భక్తుల అభీష్టాల్ని నెరవేర్చే భవ్యమైన దివ్యగిరి!

## మేనిఫెస్టో కసరత్తులో కాంగ్రెస్ ప్రజల ఆశలకు అనుగుణంగా హామీలు



**న్యూఢిల్లీ, మార్చి 6 (ప్రజామంటలు):** లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో సిద్ధం చేస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు భారీ హామీలు అందులో చేర్చినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా యువత, రైతుని దృష్టిలో పెట్టుకుని దీన్ని రూపొందించినట్టు సమాచారం. ప్రస్తుతం రాహుల్ గాంధీ నేతృత్వంలో మధ్యప్రదేశ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతోంది. అక్కడే ఈ మేనిఫెస్టోని విడుదల చేసేందుకు అవకాశాలున్నాయి. 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, కనీస మద్దతు ధరపై చట్టం చేయడం, మహిళా రిజర్వేషన్‌లు, ముస్లింల ఆర్థిక స్థితిగతులను అంచనా వేసే సచార్ కమిటీ ఏర్పాటు లాంటి హామీలు ఇందులో ఉన్నట్టు తెలుస్తోంది. వీటితో పాటు ఎగ్జామ్స్‌లో పేపర్ లీక్ చేసే వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేలా కొత్త నిబంధనలు తీసుకురానున్నట్టు సమాచారం. మధ్యప్రదేశ్‌లోని బదనావర్ ర్యాలీలో రాహుల్ గాంధీ ఈ ఎన్నికల హామీలను వెల్లడించే అవకాశముంది. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఉంటారని సమాచారం. ప్రస్తుతం ఈ మేనిఫెస్టోని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇంకా ఆమోదించాల్సి ఉంది. ఒక్కసారి ఆమోద ముద్ర పడగానే అధికారికంగా విడుదల చేస్తారు. ఇందులో కీలకంగా 5 అంశాలపై కాంగ్రెస్ ఫోకస్ చేసింది. ఎప్పటి నుంచో కాంగ్రెస్ కులగుణన గురించి ప్రస్తావిస్తోంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీ ఇచ్చింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే హామీ ఇచ్చే అవకాశాలున్నాయి.

## ఎల్ఆర్ఎస్‌పై బిఆర్ఎస్ ఆందోళన

**కాంగ్రెస్ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**



**హైదరాబాద్, మార్చి 6 (ప్రజామంటలు):** ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష బిఆర్ఎస్ ఆందోళనకు దిగింది. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి.. నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు..ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలతో హోరెత్తించారు. నాడు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు. ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆందోళన బాట పట్టింది. ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నిరసనలు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ ధర్నాకు దిగింది. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే వివేకనంద గౌడ్ , సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, నగర నేతలు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేసే వరకు వదిలి పెట్టేదిలేదన్నారు. 25 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం మోపేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. పేదలపై రూ.20 వేల కోట్లు ఆర్థిక భారం పడుతుందన్నారు. పేదలను దోచుకునేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ రద్దు చేసే వరకు కాంగ్రెస్2ను వదిలి పెట్టే ప్రసక్తే లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. మరోవైపు ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా జీహెచ్ఎంసీ ముందు సిటీ ఎమ్మెల్యేల ఆందోళనకు దిగారు. ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. ప్లకార్డులు పట్టుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. దీంతో భారీగా పోలీసుల మోహరించారు. ఇకపోతే జిల్లాల్లో ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు ఆందోళనలో పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టబత్తిని పాండురంగం 26వ వర్ధంతి

జనగామ మార్చ్ 06 (ప్రజామంటలు):



శ్రామిక ప్రజల పక్షాన నిలిచి దొరలు జాగీందార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కమ్యూనిస్టు నాయకులు పొట్టబత్తిని పాండురంగం ఆశయాలను కొనసాగించాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు నాయకులు, దివంగత పొట్టబత్తిని పాండురంగం 26వ వర్ధంతి జనగామలో వారి కుమారుడు పొట్టబత్తిని భాస్కర్, శైలజ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెల్దండ పాండురంగం స్వగృహం కమ్యూనిస్టు పార్టీ నాయకులు చేరదీసే ఒక షెల్టర్ గా ఉండేదన్నారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్ధన్, ప్రముఖ వాగ్గేయకారులు సాంబరాజు యాదగిరి, సిపిఎం నాయకులు బూడిద గోపిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు పొట్టబత్తిని భాస్కర్, శైలజ, కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యదర్శి లగిశెట్టి ప్రభాకర్, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సొమనర్సింహ చారి, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గంగరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో చిన్నారికి అరుదైన సర్జరీ

## ఎలాంటి కోత లేకుండా థోరాకాస్ స్కోపిక్ తో కణితి తొలగింపు

## అత్యంత క్లిష్టమైన సర్జరిని విజయవంతంగా చేసిన వైద్యులు

సికింద్రాబాద్ మార్చ్ 06 (ప్రజామంటలు):





గాంధీ ఆసుపత్రిలో ఎనిమిదేండ్ల చిన్నారి బాలికకు పీడియాట్రిక్ సర్జరీ డాక్టర్ల బృందం అరుదైన క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు తెలిపిన వివరాల ప్రకారం...రంగారెడ్డి జిల్లా బైరామల్ గూడ కు చెందిన మైథిలి(8) అనే బాలిక గత రెండేళ్ళుగా విపరీతమైన దగ్గు, జ్వరం కలిగి ఉండా, శ్వాస తీసుకోడానికి బాధపడుతుంది. ట్రీట్మెంట్ కోసం బాలిక తల్లిదండ్రులు సిటీలోని పలు ఆసుపత్రులకు వెళ్ళిన ఫలితం లేకపోవడంతో చివరికి గత నెలలో గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ చేయించారు. సిటీ స్కాన్, ఎం.ఆర్.ఐ లతో దయాగ్నోసిక్ చేసిన వైద్యులు బ్రోంకోజెనిక్ సిస్ట్ తో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే అసహజ రితీలో విండ్ పైప్, గుండె రక్త నాళాల మధ్య ప్రమాదకరమైన ప్రదేశంలో పెరిగిన కణితిని తొలగించడాన్ని డాక్టర్లు ఒక ఛాలెంజింగ్ గా తీసుకున్నారు. వివిద వైద్య పరీక్షల అనంతరం ఈనెల 29న పీడియాట్రిక్ సర్జరీ హెచ్.వో.డీ ప్రొ.డా.కే.నాగార్జున ఆధ్వర్యంలో వైద్య నిపుణులు బాలికకు ఎలాంటి కోత లేకుండా థోరాకాస్ స్కోపిక్ ఎక్సెషన్ ను ఉపయోగించి, రెండు గంటల పాటు శ్రమించి, అటు విండ్ పైప్, ఇటు గుండె రక్తనాళాలు దెబ్బతినకుండా, బ్రోంకోజెనిక్ సిస్ట్ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. క్లిష్టమైన సర్జరీని నిర్వహించి, కణితిని తొలగించిన పీడియాట్రిక్ సర్జరీ హెచ్వోడీ డా.కే.నాగార్జున, డాక్టర్లు ఎస్.శ్రీనివాస్, డా. మనోజ్, డా. అశ్రిత్ రెడ్డి, డా. హర్ష, డా. నేహ, డా. ప్రగ్న్యా, లతో పాటు అనిస్తీషియా ప్రొఫెసర్ డా. ఆవుల మురళి, డా.పద్మావతి, డా. రవి నాయక్, వైద్య సిబ్బందికి ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం బాలిక పూర్తిగా కోలుకుందని, త్వరలోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జీ చేస్తామని ప్రొ. కే. నాగార్జున తెలిపారు.

# ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబుకు వినతి పత్రం సమర్పించిన టిపిసిసి ఎన్నారై కన్వీనర్ షేక్ చాంద్ పాషా

జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):



టిపిసిసి ఎన్నారై కన్వీనర్ షేక్ చాంద్ పాషా ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబుకు జగిత్యాల్ మెడికల్ కాలేజ్ గెస్ట్ హౌస్లో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది గల్ఫ్ బోర్డ్ వెంటనే ఏర్పాటు చేయాలని వారికి గల్ఫ్ సమస్యలు చాలా ఉన్నాయని గత 20 ఏళ్లుగా గల్ఫ్ కార్మికులను ఆదుకుంటామని రకరకాల నాయకులకు విన్నవించుకున్నా గత ప్రభుత్వం వైఫ ల్యాల వల్ల గల్ఫ్ కుటుంబాలకు అన్యాయం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గల్ఫ్ ఆదుకుంటామని గల్ఫ్ పూర్తి చేస్తామని టీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మేనిఫెస్టో పొందుపరచడం జరిగింది. వెంటనే నకిలీ ఏజెంట్ల పట్టాలని అలాగే పోలీస్ శాఖకు బస్తమైన ఆదేశాలు జారీ చేయాలని నకిలీ ఏజెంట్ల పై ఉక్కు పాదం మోపుతూ ఎన్నారై కోర్ట్ ఎన్నారై పోలీస్ ఎన్నారై కమిషన్ ఎన్నారై హెల్ప్లైన్ సెంటర్ ఏర్పాటు చేస్తూ గెలుపు చెందిన ప్రతి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం చేయాలని తిరిగి వచ్చిన వారికి ఇచ్చి వారి వెంటనే ఆదుకోవాలని షేక్ చాంద్ పాషా టీటీసీ కన్వీనర్ 9949321330 కోరుతున్నా అన్నారు.

# విజ్ఞాన్ నెక్ట్స్ జెన్ పాఠశాలలో ఉమెన్స్ డే అవగాహన కార్యక్రమం


హుజూరాబాద్ మార్చి 06 (ప్రజామంటలు):



హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్ట్స్ జెన్ పాఠశాలలో బుధవారం రోజున ఉమెన్స్ డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన హుజూరాబాద్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ లు, మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని, పురుషులతో సమానంగా ఉండాలని, ఎక్కడైనా అలాంటి వ్యత్యాసం ఏర్పడితే ధైర్యంగా పోరాటం చేయాలని, మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలంటే ముందు బాగా చదువుకోవాలని, చదువు వల్ల సమాజంలో హోదా పెరుగుతుందని, అలాగే మన హక్కులు, బాధ్యతలు కూడా తెలుసుకోవాలని, ప్రస్తుత సమాజంలో మహిళ పైన అరాచకాలు జరుగుతున్నాయని, ఏదైనా సమస్య జరిగినప్పుడు ముందుగా తల్లిదండ్రులకు చెప్పాలని లేదా 100 కూడా ఫోన్ చేసి కంప్లైంట్ ఇవ్వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, లోక్ అదాలత్ మెంబర్ సమ్మయ్య, న్యాయవాదులు భగవాన్ రెడ్డి, విజయ రెడ్డి, మాధవి, భాను కిరణ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర బందోబస్తు ఏర్పాట్ల పర్యవేక్షించిన DCP భారీ

వేలేర్ మార్చ్ 06 (ప్రజామంటలు):



వేలేర్ మండలం మల్లికుదుర్ల గ్రామంలోని వచ్చే మహాశివరాత్రి సందర్భంగా శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద శివరాత్రి జాతర బందోబస్తు ఏర్పాట్ల పర్యవేక్షించిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దని అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన DCP భారీ ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి తిరుమల్ ధర్మసాగర్ సీఐ మహేందర్ వేలేర్ ఎస్సై హరిత పాల్గొన్నారు.

## కస్తూరిబా బాలికల విద్యాలయంలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గొల్లపల్లి మార్చ్ 06 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలం కస్తూర్బాగ్ స్కూల్ లో సూపర్వైజర్ మమత మాట్లాడుతూ.... సమాజంలో బాలికలు మహిళలపై జరుగుతున్న హింస గురించి వివరిస్తూ వాటిని అరికట్టే విధానాలను అలాగే మొబైల్ వాడడం వల్ల వచ్చే నష్టాల గురించి, లైంగిక హింస ఆడపిల్లల అత్యాచారాన్ని అరికట్టడం బ్రూణ హత్యల సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించండి చెప్పడం ఎ. అంటే ప్రతి విషయంలోనూ ఆడపిల్లలు అవేర్నెస్ కలిగి ఉండటం, బీ. అంటే బి కేర్ ఫుల్ సీ . అంటే ప్రతి విషయంలోనూ ఆడపిల్ల కాన్ఫిడెన్స్ గా ఉండటం

అనే విషయాలతో విద్యార్థులకు వివరించి చెప్పడం అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ సఖి 181 చైల్డ్ లైన్ 1098 గురించి పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో టెన్షన్ కు గురి అయినప్పుడు టోల్ ఫ్రీ 14416 నెంబర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత సఖి వన్ స్టాప్ సెంటర్ శారద కేజీవీపీ స్పెషల్ ఆఫీసర్ పద్మ, అధ్యాపక బృందం అంగన్వాడీ టీచర్స్ ఉమా, అనంతలక్ష్మి, విజయ, పాల్గొన్నారు.

# గొల్లపల్లి లోని వైశ్య భవన్ లో నారీ శక్తి వంధన్

## ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం

గొల్లపల్లి మార్చ్ 06 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలంలోని వైశ్య భవన్ లో నారీ శక్తి వంధన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా హాజరై ప్రసంగించారు ఈ ఇట్టి కార్యక్రమము దేశవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏర్పాటు ఈ వర్చువల్ సమావేశంలో భారత ప్రధాని మోడీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి ప్రసంగిస్తూ మోడీ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తూ ఉన్నదని ఈ క్రమంలో విజయం సాధిస్తుందని అందుకు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్న కోట్ల మంది మహిళలే సాక్ష్యం అన్నారు.

పశ్చిమ బెంగాల్లో బిజెపిఏతర రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న దాడులు తీవ్రంగా కలిచి వేస్తున్నాయన్నారు. మహిళల అభివృద్ధి కోసం, రాజకీయ రంగాల్లో రాణించడం కోసం మోడీ సర్కార్ చిత్తశుద్ధితో ఉందనడానికి మరో సాక్ష్యమే మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదింప చేయడమే అని నరేంద్ర మోడీ చెప్పారు. దేశం లోని ప్రతి చెల్లెకు ప్రతి అక్కకు నరేంద్ర మోడీ కుటుంబంలో భాగస్వామ్యం ఉందని చెప్పారు. ప్రతి మహిళకు భాజపా ప్రభుత్వంలో రక్షణతో పాటు అభివృద్ధికి చేయూత ఉంటుందన్నారు. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జగిత్యాల పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల కృష్ణ హరి ముఖ్యఅతిథిగా హాజరై నరేంద్ర మోడీ మహిళా పక్షపాత నియమాలపై, నిర్ణయాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణ హరి మాట్లాడుతూ దేశంలోని పేద కుటుంబాలకు ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తున్న సిలిండర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టిస్తున్న మరుగుదొడ్లు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన లో భాగంగా పేదలకు కట్టిస్తున్నటువంటి ఇండ్లు మొదలైన అనేక రకాల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కట్ట మహేష్ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బతికె పెల్లి ఎంపిటిసి చింతకింది అనసూయ నియోజకవర్గ మహిళా మోర్చా కన్వీనర్ సింగు అంజలి అసెంబ్లీ కోకన్వీనర్ బందారు లక్ష్మణ్ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపల్లి సత్యం ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ మంచే రాజేష్ రూరల్ పార్టీ అధ్యక్షుడు సంగెపు గంగారాం ధర్మపురి టౌన్ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ కుమార్ ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రావు హనుమంతరావు పెగడపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి వెలగటూరు అధ్యక్షుడు గోపతి జనార్ధన్ బుగ్గారం మండల పార్టీ అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొత్తూరు బాబు మహిళామోర్చా నాయకురాళ్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు 600 మంది మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులను బదిలీ చేయండి

## కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ



జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):

స్థానిక మున్సిపల్ కమీషనర్, ఆర్ వో ల ను బదిలీ చేయాలని గత సమావేశంలో తీర్మానం చేసినా, రాజకీయ, అధికారుల అండతో ఇక్కడే కొనసాగుతూ, మున్సిపల్ నిధులనువీటిని బదిలీ చేయాలని 35 వ వార్డ్ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పక్కదారి పట్టిస్తున్న శానిటేషన్, యితర అభివృద్ధి పనులకు సంబంధించిన సమాచారాన్ని కౌన్సిలర్ల ఈయకపిగా, ఏదైనా రాడివ్వందని చెపుతూ, రాడిచిన వాటికి కూడా జవాబివ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వీరిని వెంటనే మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయానికి అప్పగించాలని జయశ్రీ కోరారు.

# చెరుకు రైతులకు తీపి కబురును త్వరలోనే వినిపిస్తాం

## వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తాం

## రాష్ట్ర మంత్రి డి. శ్రీధర్ బాబు

జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):




రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమనీ.. చెరుకు రైతులకు తీపి కబురును త్వరలోనే వినిపిస్తామని, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తామని రాష్ట్ర పరిశ్రమల మరియు ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు వెల్లడించారు. జిల్లాలోని ముత్యం పేటలో మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ తెలిసిందే. ఈ మేరకు చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ గా డి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటుగా ప్రభుత్వ ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా లతో కలిసి చక్కెర ఫ్యాక్టరీ పరిశీలనకు వెళ్తున్నారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో చేరుకున్న సందర్భంలో...మెడికల్ కళాశాల అతిథిగృహంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చక్కర ఫ్యాక్టరీ పునరుద్ధరించడమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మూతపడిన చక్కర ఫ్యాక్టరీని పునరుద్ధరణ కావించడానికి సమగ్రమైన నివేదిక అందజేసి, చెరుకు రైతుల జీవితాల్లో మార్పు తీసుకువస్తామని అన్నారు. ఎన్ని ఇబ్బందులయినా, ఎన్ని సమస్యలు వచ్చినా మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న త్రికూటేశ్వర ఆలయం

## దాతల సహకారంతో ఆలయంలో మార్బుల్స్ ఏర్పాటు

భీమదేవరపల్లి మార్చి 06 (ప్రజామంటలు):



కాకతీయుల కాలం నాటి ప్రాచీన కట్టడం, మన ప్రాంతంలో బ్రహ్మసూత్రం కలిగిన ఏకైక శివలింగం గల ముత్తారం త్రికుటేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినాల జాతరకు ముస్తాబవుతుంది. శివరాత్రి ఆలయంలో భక్తులకు తగిన ఏర్పాట్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ భక్త బృందం సభ్యులు తెలిపారు. ఆలయంలోని గర్భగుడిలో దాతల సహకారంతో మార్బుల్స్ వేసినట్లు తెలిపారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తురాలు హేమలత సహకారంతో దాదాపు 40 వేల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.



# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనులు త్వరగా చర్యలు చేపట్టాలి

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

మెట్ పల్లి/ జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):

ముత్యం పెట్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆవరణ లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యులు రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమంలో భాగంగా ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీదర్ బాబు తో కలిసి పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్, మెట్ పల్లి ఎమ్మెల్యే డా. కే. సంజయ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనులకు త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు..రైతులు చెరకు పంట సాగుకు ముందుకు వస్తున్నారు అని,సరైన మద్దతు దర, సౌకర్యాలు ఉండాలని అన్నారు. చెరకు ఫ్యాక్టరీ నీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రైతు పక్ష పాతి కెసిఆర్, కవిత కృషి తో ఏడాది పాటు కొనసాగించి, ట్రావెలింగ్ సపోర్ట్ ప్రైస్ ఇచ్చి, అనంతరం బోదన్, కామారెడ్డి లకు కేటాయించినా సరైన సాగు విస్తీర్ణం లేక చేతులు ఎత్తే పరిస్తితి వచ్చింది అని అన్నారు. గతంలో పసుపు పంట కూడా సాగు విస్తీర్ణం ఉన్నా సరైన మద్దతు ధర లేక పోవడం వల్ల సాగు విస్తీర్ణం తగ్గింది అని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల నిదులు కేటాయింపు చేయాలని ఆలోచన చేసినా,షుగర్ ఫ్యాక్టరీ లో ప్రైవేట్ భాగస్వామ్యం కూడా ఉందని వాటి పై కూడా ఆలోచన చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ జరిగితే తాను కూడా చెరుకు సాగు కు ముందుకు వస్తానని, జగిత్యాల ప్రాంత రైతులు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అని అన్నారు.ప్రభుత్వం ఎన్నికల స్టంట్ గా ఈ చర్చ ఉండదని భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలో ముగ్గురు విద్యార్థులు డిబార్



జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు): ప్రథమ సంవత్సర జనరల్ విద్యార్థులకు జరిగిన గణిత శాస్త్రము, జంతు శాస్త్రము ,చరిత్ర పరీక్షలో 44 36 మంది విద్యార్థులకు 4 313 మంది హాజరైనారు. 123 మంది విద్యార్థులు గైరాజర్ అయినారు. ఒకేషనల్ విభాగంలో1130 విద్యార్థులకు గాను 977 మంది విద్యార్థులు హాజరైనా రు. 153 మంది విద్యార్థులు గైరాజరైనారు. మొత్తం మీద 95.04 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు. కొడిమ్యాల లోని ఇంటర్ పరీక్షా కేంద్రంలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన ముగ్గురు విద్యార్థులను సిట్టింగ్ స్క్వాడ్ డిబార్ చేశారు. ఇంటర్మీడియట్ మిగిలిన పరీక్షలలో విద్యార్థులు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు ప్రయత్నించకుండా పరీక్షలు రాయాలని మాల్ ప్రాక్టీస్ కు ప్రయత్నించకూడదని దీనివలన ఒకటి లేదా రెండు విద్యా సంవత్సరాలు నష్టపోయే అవకాశం ఉందని , విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఉదయం 8:45 నిమిషముల కంటే ముందుగానే వారికి కేటాయించిన సీట్లో కూర్చోవాలని పరీక్షల కన్వీనర్ బి. నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వేములవాడ ధర్మకర్తగా చంద్రం నియామకం పట్ల హర్షం



జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):

జగిత్యాల పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ అనుమల్ల చంద్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తగా నియామకం కావడం పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కాంగ్రెస్ నాయకులు పెండెం మహేందర్, అనుమల్ల జలందర్ లు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తగా అనుమల్ల చంద్రం నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రం కు రాజేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న పొన్నం యువసేన నాయకులు రమేష్, మహేందర్

ఎల్కతుర్తి మార్చ్ 06 (ప్రజామంటలు):



హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో ఇటీవలే మరణించినటువంటి షడ్మకి సాంబయ్య కస్తూరి భద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు పొన్నం యువసేన నాయకులు అనంతరం వారి కుటుంబాలకు పొన్నం యువసేన ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశామని తెలిపారు ఈ సందర్భంగా పొన్నం యువసేన నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాట్లాడుతూ మండలంలో వృద్ధాప్యంలో ఉండి వారికి అన్నం పెట్టనటువంటి కుటుంబాలు ఎవరైతే ఉన్నారో అటువంటి వృద్ధాప్య కుటుంబాల సమాచారం ఇస్తే వృద్ధులకు తన వంతుగా తోసిన సహాయం చేయడానికి తోడ్పడతానని ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ నిరుపేద కుటుంబాలకు అండగా పొన్నం యువసేన ఉంటుందని నిరుపేద కుటుంబాలకు తోచిన సహాయంతో ఆదుకోవడం ఎంతో తృప్తినిస్తుందని ఆ భగవంతుని యొక్క ఆశీర్వాదము మాపై ఉంటే పెద్ద ఎత్తున మరింతగా పొన్నం యువసేన ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు చేయడానికి తోడ్పడతానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముషికే శ్రీనివాస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డ్ మెంబర్ పెండ్యాల భాస్కర్ ఎక్స్ ఉపసర్పంచ్ ఆరెపల్లి సమ్మయ్య పెండ్యాల స్వామి చిర్ర సుదర్శన్ యూత్ అధ్యక్షులు పెద్దబోయిన కార్తీక్ పంజాల అవినాష్, పంజాల పాండు, ఆరేపల్లి శీను, కృష్ణాకర్, సమ్మయ్య, రమేష్, పెండ్యాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య సమాజ్ లో మహర్షి దయానంద్ సరస్వతీ ద్విశతాబ్ది జయంతి

సికింద్రాబాద్ మార్చ్ 06 (ప్రజామంటలు):



మహర్షి దయానంద సరస్వతీ ద్విశతాబ్ది జయంతి వేడుకలు చివరి రోజు బుధవారం సీతాఫల్మండి ఆర్య సమాజ్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా వర్శిటీ విశ్రాంత ఆచార్య డా.మనస చెన్నప్ప మాట్లాడుతూ...ఆర్య సమాజం ఒక మతం కాదని, అది శ్రేష్ట పురుషుల సమూహమని, విశ్వ జనులను ఆర్యులుగా చేయడమే దాని ఉద్దేశ్యమని అన్నారు. మహర్షి దయానంద సరస్వతీ విశిష్ట సేవలను ఈసందర్భంగా పలువురు వక్తలు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన వైదిక సాహిత్య పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డా.చెన్నప్ప, రావికంటి కృష్ణమూర్తి, డి. నర్సయ్య, యాదగిరి లు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ఆర్య సమాజం అద్యక్షులు డి. గంగాధర్, పండితులు రావికంటి కృష్ణమూర్తి, డి. నర్సయ్య, యాదగిరి పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ అమలు చేయాలని బారాస ధర్నా





జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో జగిత్యాల పట్టణ బి అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యం లో కాంగ్రెస్ ప్రభుత్వ ఎల్ఆర్ఎస్ ఫీజు కు వ్యతిరేకంగా జగిత్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టి జగిత్యాల పట్టణములో దాదాపు 8000 పైగా ధరకాస్తులు. ఎల్ ఆర్ ఎస్ క్రింద క్రమబద్ధీకరణ కొరకు పెండింగ్ లో వున్నవి అని,కాంగ్రెస్ ఎన్నికల హామీ లో భాగంగా ఉచిత ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని,లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి అని,మాస్టర్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ నిరసన ,ధర్నా చేపట్టి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని సమర్పించిన జగిత్యాల పట్టణ బి అర్ ఎస్ పార్టీ నాయకులు.

## సీఎం రేవంత్ రెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఫోటోలకు పాలాభిషేకం



**జనగామ మార్చ్ 06 (ప్రజామంటలు):** గృహజ్యోతి పథకం జీరో బిల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ పథకం క్రింద జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పొచన్నపేట గ్రామంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ కి డి.సి.సి అధ్యక్షుడు కొమ్మరి ప్రతాప్ రెడ్డీ లకు పాలాభిషేకం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అకిరెడ్డి శ్రీధర్, యూత్ అధ్యక్షుడు శ్రీపతి, అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బి.ఆర్.ఎస్. యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ



**జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):** పట్టణ బిఆర్ఎస్ యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుక్కల శ్రీకాంత్( టిల్లు) నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు సుల్తాన్ భాగ్యలక్ష్మి, పట్టణ యువమోర్చా అధ్యక్షులు కొత్తకొండ వినీత్ గౌడ్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి వందన్ అభియాన్ లో భాగంగా మోడీ వర్చువల్ ఉపన్యాసం





**జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):** పట్టణంలోని స్థానిక వికెబి ఫంక్షన్ హాల్లో "శక్తి వందన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఎల్ఈడి స్క్రీన్ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ ఉపన్యాసాన్ని వీక్షించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు సుల్తాన్ భాగ్యలక్ష్మి, పట్టణ యువమోర్చా అధ్యక్షులు కొత్తకొండ వినీత్ గౌడ్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ఉపాధ్యక్షులు గాదస్ రాజేందర్, మల్లీశ్వరి, సింగం పద్మ, భానుప్రియ, మధురిమ, పుష్పారెడ్డి, లక్ష్మీ, మేకల లక్ష్మి మరియు బిజెపి మహిళా మోర్చా నాయకురాలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### ఉత్తమ సేవలు అందించిన మహిళలను సత్కరించిన డా. భోగ శ్రావణి



**జగిత్యాల జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):** పట్టణంలోని స్థానిక ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ముందస్తు వేడుకల్లో పాల్గొని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన మహిళా మణులను సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురుతాని భాగ్యలక్ష్మి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దురిశెట్టి మమత, మల్లీశ్వరి, సింగం పద్మ, భానుప్రియ, మధురిమ, పుష్పారెడ్డి, లక్ష్మీ, మేకల లక్ష్మి మరియు బిజెపి మహిళా మోర్చా నాయకురాలు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ముందస్తు మహిళా దినోత్సవం



**కోరుట్ల మార్చ్ 06 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో ఆర్య వైశ్య మహిళలు ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకొన్నారు. వారు మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఒక పురుషుడి విజయం వెనుక స్త్రీ పాత్ర ఎంతో ఉంటుందని అనేక సందర్భాల్లో నిరూపితం అయ్యిందని ఒక తల్లిగా, భార్యగా, అక్కగా మరియు చెల్లిగా ఇన్ని భాద్యతలను మోసిన స్త్రీ అన్ని రంగాల్లో నేడు అగ్రగామిగా ఉందని పేర్కొన్నారు. అనంతరం అట పాటలతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళా లోకానికి తెలిపారు. ఈ కార్యక్రమం లో ముక్క రజిత, గంగి శెట్టి శ్రీవాణి, కంటాల అనితా దేవి, కోటగిరి శైలజ, మరియు వైశ్య సోదరీ మణులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో శక్తి వందన్





**కోరుట్ల మార్చ్ 06 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ భవనంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శక్తి వందన్ అభియాన్ కార్యక్రమం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ రావు, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ సమక్షంలో శక్తి వందన్ కన్వీనర్ సుదవేని మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్త గుగ్గిల్ల తుక్కారాం మాట్లాడుతూ మహిళలంతా కమలంతో జోడు కట్టి మరొక్కసారి ప్రధాని మోడీని గెలిపించాలని కోరారు గత పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరాలుగా మారాయని ప్రతి పేద కుటుంబానికి ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు ప్రతి పేద ఇంటికి శాశ్వత మరుగుదొడ్డి నిర్మాణాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పక్కా ఇండ్లు దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల పైన ఇండ్ల నిర్మాణం ఆయుష్మాన్ భారత్ 5 లక్షల ఆరోగ్య బీమా పథకం ఉచిత రేషన్ సుకన్య సమృద్ధి యోజన ద్వారా బాలికలకు ఆర్థిక లబ్ధి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా రెండు లక్షల బీమా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వందలాది సంక్షేమ పథకాలను గత పది సంవత్సరాల్లో మోడీ అమలు పరిచారని తెలిపారు. ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేశ్, జిల్లా ప్రధ్యాన కార్యదర్శి యాదగిరి బాబు, కార్యదర్శి పీసరి నర్సయ్య,గంగారం, అధికార ప్రతినిధులు తిరుమల వాసు, లక్ష్మినారాయణ , సీనీయర్ నాయకులు రుద్ర శ్రీనివాస్ జక్కుల జగదీశ్వర్ ,మిట్టపెల్లి కృష్ణ మూర్తి,ఆకుల రంజిత్ పట్టణ ప్రధ్యాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయి చందు,బీజేవైఎం జిల్లా కార్య దర్శి సాదిగె మహేశ్, ముల్క అంజనేయులు, ఐటీ సెల్ నాయకులు ఇత్యాల నవీను, ఎర్ర రాజెందర్, చెట్టిపెల్లి ఓం ప్రకాశ్, దమ్మ స%శీ%తోష్ ,ఛాంధు పాషా, దుర్గ ప్రసాద్, వడ్ల కొండ శ్రీనివాస్, సాయి కృష్ణ, ఎడమన పెల్లి సాయి, క%శీ%టం రమణ, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ భవనానికి భూమి పూజ

### పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల మార్చ్ 06 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో ఆర్ఎంపీ, పీ ఎంపీ నూతన భవనానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యో నారాయనో హరి అన్నట్టుగా వైద్యుని యొక్క పాత్ర సమాజం లో చాలా కీలక మైనదని దేవుడు ఎలాగైతే మనలో ఉన్న చెడును నిర్మూలిస్తాడో అలాగే వైద్యుడు మనిషి శరీరం లో రోగాన్ని నిర్మూ లించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాడని ముఖ్యంగా గ్రామాల్లో వీరు చేసే సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతితులుగా గా డా :అనూప్ రావు డా :స్వేతి అనూప్ రావు, ఐఎంఏ అధ్యక్షులు రేగొండ రాజేష్, కేశవ అన్వేష్, పసునూరి మనోజ్, అనూరాధ మరియు ఆర్ఎంపీ, పీఎంపీ అధ్యక్షులు సంద శ్రీపతి, కొక్కుల శ్రీనివాస్, భారీ ఖాన్ ముబీన్, శంకర్, స్వామి రాం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 317 బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలి

### మంత్రి శ్రీధర్ బాబుకు పిఆర్టియుటిఎస్ నేతల వినతి- సమస్య పరిష్కారానికి మంత్రి హామీ



**కోరుట్ల మార్చ్ 06 (ప్రజామంటలు):** జీవో 317 ప్రకారం కొత్త జిల్లాల వారిగా జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ విభజనలో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనంద రావులు బుధవారం వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 317 వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు భార్య, భర్తలు వేర్వేరు జిల్లాలో పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా స్థానికతను కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు , భార్య పిల్లలకు దూరమై మానసిక క్షోభకు గురయ్యారని కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘంలో మీరు సభ్యులు కాబట్టి వీలైనంత తొందరలో సమస్యను పరిష్కరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అమర్నాథ్ రెడ్డి, ఆనందరావులు కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వీలైనంత తొందరలో ప్రభుత్వానికి నివేదిక అందజేసి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చాలా సార్లు సూచించిన విధంగా, పాత ఉమ్మడి జిల్లాల ప్రకారం జోన్ల ఏర్పాటును కూడా పరిశీలిస్తామని మంత్రి పేర్కొన్నారని తెలిపారు.

## రామక్రిష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల వీడ్కోలు వేడుకలు







**కోరుట్ల మార్చ్ 06 (ప్రజామంటలు):** స్థానిక రామక్రిష్ణ డిగ్రీ & పిజి కళాశాలలో మొదటి మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు "అల్విదా 2024" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణగా ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని కోరారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయ . ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్ స్పెక్టర్ గజానంద్, డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, రామకృష్ణ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సకినాల రాజు, డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న ఎస్సై ఏ. అనిల్




**ఇబ్రహీంపట్నం మార్చ్ 06 (ప్రజామంటలు):** మొగిలిపేట్ గ్రామానికి చెందిన రాపాని రమేష్ అనునతడు మొగిలిపేట్ గ్రామ శివారులో గల గోదావరి నుండి అక్రమంగా ఇసుకను తన ట్రాక్టర్ లో ఉదయం 6 గంటలకు గోధూర్ గ్రామంలోనికి తరలిస్తుండగా, గోధూర్ గ్రామ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్కు కు తీసుకొని వచ్చి అతని పై కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై ఏ. అనిల్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాధళ్ మండల అధ్యక్షుడిగా నాంపల్లి వేంకటాద్రి



**ఇబ్రహీంపట్నం మార్చ్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ సేవధళ్ అధ్యక్షుడిగా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామనికీ చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు నాంపల్లి వెంకటాద్రి ని బుధవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవధళ్ అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ నియమించారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో వెంకటాద్రి కి నియమకపత్రం అందచేశారు. ఈసందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతు తనపైన నమ్మకం తో సేవధళ్ మండల అధ్యక్షుడు గా నియటం పట్ల పార్టీ అభివృద్ధి కీ,అరు గ్యారెంటీ ల అమలు లో ప్రజలలోకీ తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కృషి చేస్తానన్నారు. తన నియమకం కు సహకారాన్ని అందిచిన కోరుట్ల నియెజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సంగరావు, జువ్వాడి కృష్ణ రావు, జిల్లా సేవదల్ అధ్యక్షుడు అందె మారుతి, కోరుట్ల కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జ్ బెజ్జారపు భూమాచారి, ఇబ్రహింపట్నం మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి కీ కృతజ్ఞతలు తెలిపారు. వెంకటాద్రి నియమకం పట్ల పలు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాల సందర్శన



**మెట్ పల్లి మార్చ్ 06 (ప్రజామంటలు):** ఐసిడిఎస్ జిల్లా సంక్షేమ శాఖ అధికారిని వాణిశ్రీ మరియు మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ తిరుమల దేవి మెట్ పల్లి పట్టణంలో పలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడం జరిగింది. దాంట్లో భాగంగా రిజిస్టర్లులు, ఆరోగ్య లక్ష్మి, భోజనం, తనిఖీ చేశారు తదనంతరం మార్చి నెల నుండి ఆన్లైన్లో సర్వే చేయాలని సర్వేలో ఉన్న లబ్ధిదారులను అందర్నీ కవర్ చేయాలని కచ్చితంగా బరువు ఎత్తులు చూడాలని సూచించారు బరువు తక్కువగా ఉన్న పిల్లను గుర్తించి ఆరోగ్య పరీక్షలు చేయించి పర్యవేక్షణ తో కూడిన ఫీడింగ్ ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జిల్లా అధికారినీ వాణిశ్రీ మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ తిరుమల దేవి, అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ, ఆయా తహర బేగం, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎంపీపీ సర్వసభ్య సమావేశం



**జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):** రూరల్ ఎంపీపీ మహేష్ అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన రూరల్ మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమాదేవి, ఎమ్మార్వో రామ్మోహన్, ఎంపీటీసీలు, మండల స్థాయి ఆధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా ఎల్ ఆర్ ఎస్ సర్టిఫికెట్ ఇవ్వాలని ధర్నా



**మెట్ పల్లి మార్చ్ 06 (ప్రజామంటలు):** మెట్ పల్లి శాస్త్రి చౌరస్తా వద్ద బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు భారముగా ఉన్న ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలని ఉచితంగా ఎల్ ఆర్ ఎస్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి వినతి పత్రం అందించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు బోయిన్పల్లి చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రద్దు చేయాలని కోరిన ఈ పార్టీ ఇప్పుడు వసూలు చేస్తామనడం సరికాదని దీనిపై పార్టీ పరంగా ప్రజలతో కలిసి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోయిన్పల్లి చంద్రశేఖర రావు, రానావేణి సత్య నారాయణ, కౌన్సిలర్సు మొరపు గంగాధర్, బంగారు కాళ్ళ కిషోర్, లంక గంగాధర్, మన్ని ఖాన్, జావిద్ మార్గం హనుమాన్లు ధ్యావనపల్లి రాజారాం, ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్ ఓజ్జన శ్రీనివాస్, బర్ల రమేష్, లింగంపల్లి సంజీవ్, ఆకుల ప్రవీణ్, గజం రవి, మొరపు తేజ,శివ, భరత్, షేక్ నవాబ్, బర్లా అర్జున్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక రవాణా డంప్ చేసి దందా సాగింపు



**ధర్మసాగర్ మార్చ్ 06 (ప్రజామంటలు):** మండలంలోని పలు గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. ఇసుకను డంప్ చేసి మరీ దందా సాగిస్తున్నారు. మండలంలోని కాశాగూడెం, రాయగూడెం, తాటికాయల, పెద్దపెండ్యాల , నారాయణగిరి, ముప్పారం గ్రామాలలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఆయా గ్రామాల శివారు వాగుప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా రాత్రి, పగలు తేడా లేకుండా కొద్ది రోజులుగా జోరుగా సాగుతుంది. గతంలో కురిసిన భారీ వర్షాలకు ఉధృతంగా వరద నీరు రావడంతో వాగు ప్రాంతాలలో ఇసుక మేటలు వేసింది. దీంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. అదును చూసి తమకు ఇష్టం వచ్చినట్లుగా దోచుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా విక్రయాలకు పాల్పడుతున్నారు. గ్రామంలో ఇసుకను అక్రమంగా మండల కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఒక్క ట్రిప్పునకు రూ. 5 వేల నుండి రూ. 6వేల వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. తమ వ్యాపారాలను మూడు పూలు. ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మరికొందరు ఇసుకను డంప్ చేసుకొని యధేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నారు. వాగులో నుండి ఇసుకను తరలిస్తుండటంతో వాగు పరివాహక ప్రాంతాల చుట్టూ ఉన్న వ్యవసాయ బావులలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు ఇసుక తరలింపు ఆపాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు. దానిని పెడచెవిన పెట్టి వారి దందా వారు యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు , రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

### డి.ఈ.వో. డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి




**రాయికల్ మార్చ్ 06 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని యం.పి.పి.ఎస్ చెర్లకొండాపూర్ లో పని చేస్తున్న యస్.జి.టి ఉపాధ్యాయుడు దొంగ జితేందర్ రెడ్డి తను పని చేస్తున్న పాఠశాలలోనే తన ఇద్దరు కుమారులైన శ్రావణ్ దీప్ రెడ్డి, కరణ్ దీప్ రెడ్డి పిల్లలను గత ఐదు సంవత్సరం లు గా చదివిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తుండడంతో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డి.ఈ.వో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి, పరిరక్షణకు అందరు సమిష్టి కృషి చేయాలని ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులందరు జితేందర్ రెడ్డి ఆదర్శంగా తీసుకుని తమతమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ విద్యపై విశ్వసనీయత పెరుగుతుందని అన్నారు. ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పిల్లలందరినీ తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించేలా ఉత్తర్వులు జారీ చేయాలని లేనిచో ఉద్యోగానికి అనర్హులుగా ప్రకటించడం ద్వారా ప్రభుత్వ విద్య మరింత మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. దనవంతులతో పోల్చుకుంటూ హోదాకోసం ఒకరిని చూసి మరొకరు పోటీతత్వంతో నిరుపేదలైనప్పటికినీ అప్పులు చేసి ప్రైవేటు స్కూల్లలో చదివిస్తూ అప్పులపాలౌతున్ననారని, ప్రైవేటు వ్యవస్థలో బట్టి విధానంతో తాత్కాలికంగా ర్యాంకులు సాధిస్తున్నప్పటికినీ విద్యార్థులు సర్వాంగీణ వికాసం సాధించడంలేదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థి స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను అభ్యసిస్తూ సర్వాంగీణ వికాసం పొందుతారని, తద్వారా ఆదర్శవంతమైన జీవన విధానం, జాతీయ భావన, సమయస్ఫూర్తి, దేశభక్తి భావన పెరుగుతుందని అన్నారు. జితేందర్ రెడ్డి జాతీయ భావన, తమ పిల్లలను తను చదువు చెప్పుచున్న పాఠశాలలో చదివించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు అన్నారంభట్ల సూర్యనారాయణ, చంద సత్యనారాయణ, లక్కాడి రాజరెడ్డి, పుర్రె శ్రీనివాస్, కొంగరి సాయికృష్ణ, తెడ్డు నరేష్, కోమాకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం ఫసల్ బీమా కింద రాష్ట్ర రైతుల ప్రీమియం

### రాష్ట్ర ప్రభుత్వమే భరించనుండటం చారిత్రాత్మకం

### హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి



**హైదరాబాద్ మార్చ్ 06 (ప్రజామంటలు):** ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రాష్ట్ర రైతుల ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించనుండటం చారిత్రాత్మకం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రాష్ట్ర రైతుల ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించనుండటం పట్ల చెన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటల నష్టం జరిగిన సందర్భంలో పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా రాష్ట్ర రైతులకు పంట నష్ట పరిహారం అందుతుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 సంవత్సరం నుంచి పీఎం ఫసల్ బీమా యోజనను అమలు చేయకుండా రాష్ట్ర రైతులకు అన్యాయం చేసిందని చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా రాష్ట్ర రైతులకు అండగా నిలిచారని చిన్నారెడ్డి తెలిపారు.

## మహిళలపై హింస రహిత సమాజం కోసం కృషి చేయాలి




**ధర్మసాగర్ మార్చ్ 06 (ప్రజామంటలు):** మహిళలపై, ఆడపిల్లల పై హింస రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంగన్వాడీ టీచర్లు కోరారు. ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు, ఆడపిల్లల కోసం హింస రహిత సమాజాన్ని సృష్టించాలని, దీని కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహిళలతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వరూప, పరమేశ్వరి, రాజేశ్వరి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



# 13వ పెళ్లి వేడుకల్లో అల్లు అర్జున్


## భార్య స్నేహ వల్లనే నా ఎదుగుదల అంటూ ఎమోషన్

అల్లు అర్జున్, స్నేహారెడ్డిల 13వ పెళ్లి రోజు సందర్భంగా ఈ జంటకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బుధవారం ఈ జంట హ్యాపీ మ్యారేజ్ డేను సెలబ్రేట్ చేసుకుంది. పెళ్లిరోజును పురస్కరించుకుని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా సోషల్ మీడియా వేదికగా 'నేను ఇంత గొప్పగా మారడానికి నీతో బంధమే కారణం' అని ఎమోషనల్‌గా ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అంతేకాదు, ఈ పోస్ట్‌తో పాటు ఆయన షేర్ చేసిన ఫొటోలు కూడా టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. అల్లు అర్జున్, అల్లు స్నేహారెడ్డిల వివాహం 2011లో జరుగగా.. వారికి అల్లు అయాన్, అల్లు అర్హ అనే ఇద్దరు సంతానం ఉన్నారు. అల్లు అర్జున్ హీరోగా 'గంగోత్రి' సినిమాతో పరిచయమై.. అంచెలంచెలుగా ఎదుగుతూ.. ఈ మధ్య వచ్చిన 'పుష్ప' సినిమాతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపును సొంతం చేసుకున్నారు. 'పుష్ప' సినిమాలోని ఆయన నటనకు ప్రపంచమే నీరాజనాలు పలికింది. ఫలితంగా టాలీవుడ్‌కి ఇప్పటి వరకు రాని, లేని నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డ్‌ను అల్లు అర్జున్ సాధించిపెట్టారు. అయితే ఈ కీర్తి ప్రతిష్టలకు కారణం తన భార్య స్నేహారెడ్డితో ఉన్న బంధమే కారణమంటూ అల్లు అర్జున్ తన తాజా పోస్ట్‌లో చెప్పుకొచ్చారు. 'హ్యాపీ యానివర్సరీ క్యూటీ.. మన పెళ్లి జరిగి 13 సంవత్సరాలు పూర్తయ్యాయి. నా ఈ అభివృద్ధికి నీతో ఈ బంధమే కారణం. నీ ప్రశాంతతతో నాకు బోలెడంత శక్తిని ఇచ్చావ్.. ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను..' అంటూ తన భార్యతో కలిసి దిగిన ఫొటోని, అలాగే తన పెళ్లి నాటి మరో ఫొటోని అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. అల్లు అర్జున్ చేసిన ఈ పోస్ట్‌ను తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేస్తూ.. అల్లు స్నేహారెడ్డి ఓ లవ్ సింబల్‌ని పోస్ట్ చేశారు. ఈ ఫొటోలనే మళ్లీ పోస్ట్ చేస్తూ.. 'హ్యాపీ యానివర్సరీ' అంటూ ఫ్యాన్స్, నెటిజన్లు ఈ క్యూట్ కపుల్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.




# కేరళ స్టోరీ హౌజ్ నుంచి బస్తర్ మూవీ

గతేడాది 'ది కేరళ స్టోరీ' చిత్రంతో సంచలన విజయం అందుకుంది ముంబై ముద్దుగుమ్మ ఆదా శర్మ. ఇక ఈ సినిమా ప్రశంసలతో పాటు విమర్శలు కూడా అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం ఆదాశర్మ మళ్లీ కేరళ స్టోరీ చిత్ర యూనిట్‌తో చేతులు కలిపిన విషయం తెలిసిందే. ఆదాశర్మ తాజాగా నటిస్తున్న చిత్రం 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'. ఈ సినిమాకు కేరళ స్టోరీ దర్శకుడు సుదీప్తో సేన్ దర్శకత్వం వహిస్తుండగా.. విపుల్ అమృత్‌లాల్ షా, ఆషిన్ ఎ షా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం మార్చి 15న విడుదల కానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో జరిగిన మావోయిస్టుల అమానుషాల నేపథ్యంలో ఈ సినిమా రూపొందిస్తున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో మావోయిస్టులను పట్టుకునే ఐపీఎస్ అధికారి నీరజా మాధవన్ పాత్రలో ఆదా శర్మ కనిపించనుంది. ఐసిస్, బోకోహరామ్‌ల తర్వాత ప్రపంచంలోనే అత్యంత క్రూరమైన తీవ్రవాదులు మావోయిస్టులే', పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధాల్లో కన్నా.. మావోయిస్టుల కారణంగానే చనిపోయిన సైనికులే ఎక్కువ.. అంటూ ట్రైలర్‌లో వచ్చిన డైలాగ్స్ ఇంట్రెస్టింగ్‌గా సాగాయి.




# శర్వానంద్ కొత్త మూవీ లాంచ్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ముందుగా ప్రకటించినట్టుగానే నయా అప్‌డేట్‌ను షేర్ చేసింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. లాంచింగ్ స్టిల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శర్వాకు జోడీగా కృతి శెట్టి నటిస్తోంది. శర్వానంద్ మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్ 35 చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీకి మనమే టైటిల్ ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఇక ఈ పోస్టర్‌లో శర్వానంద్ పక్కనే చిన్న బాబు కనిపిస్తున్నారు. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. కథానుగుణంగా లండన్, హైదరాబాద్‌లో సినిమాను షూట్ చేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.





# ధూంధాం ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలలో నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి దర్శకుడు సాయి కిశోర్ మచ్చ. గోపీ మోహన్ స్టోరీ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమాను.. ఈ సమ్మర్‌కు రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మూవీ టీమ్ చిత్ర ఆన్ లొకేషన్‌లో రిలీజ్ చేశారు. ఈ 'ధూం ధాం' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే.. పెళ్లి బారాత్‌లో హీరోహీరోయిన్లు హ్యాపీగా డ్యాన్స్ చేస్తున్న స్టిల్‌ను ఫస్ట్ లుక్ పోస్టర్‌గా మేకర్స్ విడుదల చేశారు. కలర్ ఫుల్‌గా ఉన్న ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఓ మంచి లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు గా మేకర్స్ తెలిపారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు.



# ఆ ఒక్కటీ అడక్కు.. నుంచి ఓహ్ మేడమ్ పాట విడుదల

అల్లరి నరేష్ నటిస్తోన్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. మార్చి 22న విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్ర మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మేకర్స్ ప్రారంభించారు. లీడ్ పెయిర్– అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లాపై చిత్రీకరించిన ఫస్ట్ సింగిల్ 'ఓహ్ మేడమ్' ను77 మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ థమన్ లాంచ్ చేశారు. మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయడంలో స్పెషలిస్ట్ అయిన గోపీ సుందర్ ఈ ఎనర్జిటిక్ మెలోడీకి స్వరాలు సమకూర్చగా.. లిరిసిస్ట్ భాస్కరభట్ల కథానాయకుడిలోని భావాలను అద్భుతంగా వ్యక్తం చేశారు. అనురాగ్ కులకర్ణి తన ప్లజెంట్ వోకల్స్‌తో మ్యాజిక్ చేశాడు. మొత్తంగా, ఈ పాట ఇన్స్టంట్‌గా కనెక్ట్ అవుతుంది. అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా (ఈజీసతిజీ ంశిటబ్గీ÷÷జీర)ల జోడి తెరపై ఫ్రెష్‌గా కనిపించింది. అల్లరి నరేష్ ఆమెతో ఫ్లర్ట్ చేస్తుండగా, ఆమె అతని కంపెనీని ఆనందిస్తుంది. ప్రస్తుతం ఈ పాట టాప్‌లో ట్రెండ్ అవుతోంది. వెన్నెల కిషోర్, జామీ లీవర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ వంటివారు ఇతర పాత్రలలో నటిస్తున్న ఈ చిత్రానికి అబ్బూరి రవి రైటర్, సూర్య డీవోపీగా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా, ఈ చిత్రాన్ని 22 మార్చి న ప్రేక్షకుల ముందుకు గ్రాండ్‌గా తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.





# దేవర నుంచి జాన్వీ పోస్టర్ విడుదల

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం నటిస్తోన్న భారీ ప్రాజెక్ట్ 'దేవర'. ఈ సినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం 'దేవర పార్ట్ 1' ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కాబోతున్నట్లుగా ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. బుధవారం జాన్వీ కపూర్ బర్త్‌డే స్పెషల్‌గా ఈ సినిమా నుండి ఆమె న్యూ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు.'దేవర' సినిమాలో జాన్వీ కపూర్ పేరు 'తంగం'. ఆమె పేరుతో పాటు నిండైన చీరు కట్టులో ఉన్న ఆమె లుక్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. బ్యూటీఫుల్ బ్యూటీ అంటూ అందరూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దసరా స్పెషల్‌గా 'దేవర పార్ట్ 1' చిత్రం అక్టోబర్ 10న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్‌లోనే విడుదల చేయాలని ముందుగా మేకర్స్ డేట్ అనౌన్స్ చేశారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల ఆలస్యం కారణంగా అక్టోబర్‌కి వాయిదా వేశారు. కాగా.. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్.. సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలను పెంచేసింది. 'దేవర' గ్లింప్స్ ఏ రేంజ్‌లో ట్రెండ్ అయిందో.. సోషల్ మీడియాలో ఎలాంటి రికార్డులను క్రియేట్ చేసిందో తెలిసిన విషయమే. అలాగే రీసెంట్‌గా రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తూ విడుదల చేసిన పోస్టర్ కూడా వైరలైంది. ఇప్పుడు జాన్వీ పోస్టర్‌తో మరోసారి 'దేవర' టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, టామ్ ÷న్ చాకో, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుద్ సంగీత సారథ్యం వహిస్తుండగా శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.

# రామ్‌చరణ్ సరసన జాన్వీ అధికారికంగా పోస్టర్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి పాన్ ఇండియా చిత్రం ఆర్‌సి16 కోసం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చి బాబు సానా తో జతకట్టబోతోన్న విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై అత్యంత భారీ బ్జడెట్, భారీ స్థాయిలో వెంకట సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన నటించే హీరోయిన్ విషయంలో గత కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఫైనల్‌గా ఈ సినిమాలో హీరోయిన్‌ని మేకర్స్ ఫిక్స్ చేశారు. అతిలోకసుందరి, దివంగత నటి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా ఫిక్సయింది. ఈ విషయాన్ని మేకర్స్ జాన్వీ కపూర్ పుట్టినరోజును పురస్కరించుకుని అధికారికంగా తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో జాన్వీ నిండైన చీర కట్టులో దర్శనమిస్తున్నారు. ఈ అధికారిక ప్రకటనతో.. ఆర్‌సి16 హీరోయిన్ విషయంలో మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. అద్భుతమైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్న ఈ చిత్రానికి ఉత్తరాంధ్ర స్లాంగ్‌లో డైలాగ్‌లను అనర్గళంగా చెప్పగల నటీనటుల అన్వేషణను ఇటీవల యూనిట్ జరిపింది. ప్రముఖ తారాగణం నటించనున్న ఈ సినిమా కోసం బుచ్చిబాబు యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.



## ప్రకృతి ఒడిలో ఎంజాయ్ చేస్తున్న
# ఇంగ్లాండ్ క్రికెటర్లు



ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం? భారత్‌లో పర్యటిస్తున్న ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 1-3 తేడాతో సిరీస్‌ను చేజార్చుకుంది. ఇక, సిరీస్‌లోని చివరి మ్యాచ్ ధర్మశాల వేదికగా మార్చి 7 స్టార్ట్ కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు లభించిన విరామ సమయాన్ని ఇంగ్లండ్ క్రికెటర్లు చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రకృతి ఒడిలో సేద తీరుతూ చిల్ అవుతున్నారు. ఇంగ్లండ్ వెటరన్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ సహచర క్రికెటర్లతో కలిసి స్థానిక జలపాతంలో రీఫ్రెష్ అవుతూ కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. ఇక, ఇంగ్లీష్ ఆటగాళ్లు సిరీస్ ఓటమిని సైతం మరిచిపోయి ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఇక్కడి వాతావరణం వారికి బాగా నచ్చినట్లుంది. హిమాచల్ ప్రదేశ్ శీతల రాజధాని అయిన ధర్మశాల ఇంగ్లండ్ పరిస్థితులకు చాలా దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతం ప్రకృతి సౌందర్యానికి కూడా పెట్టింది పేరు.. అయితే, ఇక్కడి జలపాతాలు, ఎత్తైన మంచు కొండలు భూతల స్వర్గాన్ని తలపిస్తాయి. అందుకే ఈ ప్రాంతం ఇంగ్లాండ్ క్రికెటర్లకు స్వదేశానుభూతిని కలిగించినట్లుంది. అయితే, ఇదిలా ఉంటే, భారీ అంచనాల నడుమ భారత్‌లో అడుగు పెట్టిన ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ పేలవ ప్రదర్శనతో సొంత అభిమానులను నిరుత్సాహర్చింది. బజ్‌బాల్ అంటూ ఊదరగొట్టిన వీరు రోహిత్ సేన దెబ్బకు తోకముడిచారు. బెన్ డకెట్, ఓలీ పోప్, రూట్ సెంచరీలు మినహా ఈ సిరీస్‌లో ఇంగ్లండ్‌కు చెప్పుకోదగ్గ ప్రదర్శనలు ఏమీ లేవు.. స్టార్లతో నిండిన జట్టు నుంచి ఊహించని ప్రదర్శనతో భారత క్రికెట్ అభిమానులు సైతం అసంతృప్తిగా ఉన్నారు.

## టెస్టు ర్యాంకింగ్స్‌ల్లో మెరిసిన భారత ఆటగాళ్లు



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) బుధవారం తాజా టెస్టు ర్యాంకింగ్స్ ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్ లో భారత ఆటగాళ్లు లాభపడ్డారు. ఇంగ్లండ్తో టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన యశస్వి జైస్వాల్‌కు ఈ అవార్డు దక్కింది. యంగ్ జైస్వాల్ తొలిసారి టాప్ 10లో చోటు దక్కించుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా మెరుగయ్యారు. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ తలో 2 స్థానాలు మెరుగుపరుచుకున్నారు. వారి స్థానంలో శుభ్మన్ గిల్, రవీంద్ర జడేజా తుది జట్టులోకి వచ్చారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా మెరుగయ్యాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ 1 స్థానం మెరుగుపరుచుకుని 8వ స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ 2 స్థానాలు ఎగబాకి 10వ స్థానానికి చేరుకుంది. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో యశస్వి అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 2 డబుల్ సెంచరీలు సాధించాడు. టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రెండు స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. అలాగే శుభ్మన్ గిల్ 31, రవీంద్ర జడేజా 37వ స్థానంలో ఉన్నారు.ఐసీసీ తాజాగా ప్రకటించిన టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్ లో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా సత్తా చాటాడు. అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో రవిచంద్రన్ రెండో స్థానంలో ఉన్నాడు. ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బౌలింగ్ ర్యాంకింగ్స్ లో ఒక స్థానం కోల్పోయి ఏడో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుత సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా యశస్వి జైస్వాల్ నిలిచాడు. 4 మ్యాచుల్లో 8 ఇన్నింగ్స్‌ల్లో 655 పరుగులు చేశాడు. ఈ సందర్భంగా 2 డబుల్ సెంచరీలు కూడా సాధించాడు. ఈ సిరీస్ లో 700 మార్కును అందుకోవడానికి కేవలం 45 పరుగుల దూరంలో ఉన్నాడు.

## గ్రౌండ్ సిబ్బందిపై బెయిర్ స్టో ప్రశంసలు



ధర్మశాల వేదికగా భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న చివరి టెస్టు మ్యాచ్ పిచ్‌పై ఇంగ్లండ్ ఆటగాళ్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఈ సిరీస్‌లో తొలి నాలుగు టెస్టుల పిచ్‌పై ఇంగ్లండ్ ఆటగాళ్లు ప్రశ్నలు లేవనెత్తారు. అయితే, భారత పిచ్ గురించి ఆంగ్లేయుడి నోటి నుంచి పాజిటివ్ కామెంట్ రావడం ఇదే తొలిసారి. ధర్మశాల పిచ్ ను చూసిన ఆంగ్లేయులు పిచ్ బాగుందని అభివర్ణించారు. పిచ్ ను సిద్ధం చేసిన గ్రౌండ్ స్టాఫ్ ను ఆయన అభినందించారు.ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరిస్‌లో చివరి మ్యాచ్ జరగనుంది. మ్యాచ్ కు ముందు ఇంగ్లండ్ మీడియా సమావేశం నిర్వహించింది. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఇంగ్లండ్ తరపున జానీ బెయిర్ స్టో మాట్లాడుతూ 'ధర్మశాల పిచ్ చాలా బాగుంది. ఇటీవల ఈ పిచ్‌పై రంజీ ట్రోఫీ మ్యాచ్ కూడా జరిగింది. దీంతో పాటు అవుట్ ఫీల్డ్ కూడా చాలా అద్భుతంగా కనిపిస్తోంది. వీరందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఇక్కడి వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుని గ్రౌండ్ సిబ్బంది పిచ్ ను అద్భుతంగా సిద్ధం చేశారంటూ చెప్పుకొచ్చాడు. ధర్మశాల వేదికగా ఇంగ్లాండ్ వికెట్ కీపర్ జానీ బెయిర్ స్టో తన 100వ అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ ఆడనున్నాడు. ఇంగ్లాండ్ తరుపున 100వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న 17వ ఇంగ్లాండ్ క్రికెటర్‌గా నిలిచాడు. మరోవైపు జానీ బెయిర్ స్టోకు ఈ సిరీస్ ప్రత్యేకం కాదు. ఈ మొత్తం సిరీస్ లో బెయిర్ స్టో బ్యాట్ నుంచి ఒక్క సెంచరీ ఇన్నింగ్స్ కూడా రాలేదు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు తన బ్యాట్‌తో 170 పరుగులు మాత్రమే చేశాడు. తన 100వ టెస్టు మ్యాచ్ గురించి జానీ బెయిర్ స్టో మాట్లాడుతూ 'ఇది నాకు చాలా ఎమోషనల్ గా ఉంటుంది. 100 టెస్టు మ్యాచ్ ఆడటం చిరస్మరణీయం' అంటూ తెలిపాడు.ఇక సిరీస్ విషయానికొస్తే.. 5 టెస్టుల సిరీస్ లో భారత్ 3-1 ఆధిక్యంలో నిలిచింది. ధర్మశాల టెస్టులో గెలిచి సిరీస్ ను 4-1తో కైవసం చేసుకోవాలని భారత్ భావిస్తోంది. మరోవైపు చివరి మ్యాచ్ లో గెలిచి భారత్ కు వీడ్కోలు పలకాలని ఇంగ్లండ్ భావిస్తోంది. సిరీస్ లో తొలి టెస్టులో విజయం సాధించిన ఇంగ్లండ్ అప్పటి నుంచి వార్తల్లో నిలుస్తోంది.

చివరి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు: బెన్ డకెట్, జాక్ క్రాలీ, ఓలీ పోప్, జో రూట్, జానీ బెయిర్స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్, జేమ్స్ అండర్సన్, మార్క్ వుడ్.

# నేటి నుంచి ధర్మశాలలో ఐదో టెస్ట్



ఐదు టెస్టుల సిరిస్‌లో భాగంగా భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య నేటి నుంచి అంటే గురువారం చివరి మ్యాచ్ జరగనుంది. ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఉదయం 9.30 గంటల నుంచి ఈ మ్యాచ్ జరగనుంది. ఉదయం 9 గంటలకు టాస్ జరగనుంది. రాంచీ టెస్టులో విజయం సాధించిన భారత్ 3-1తో ఆధిక్యంలో నిలిచి సిరీస్ ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా బరిలోకి దిగనున్నాడు. నాలుగో టెస్టులో అతనికి విశ్రాంతినిచ్చారు. అదే సమయంలో సిరీస్‌లో విఫలమైన రజత్ పాటిదార్ స్థానంలో దేవదత్ పడిక్కల్ అరంగేట్రం చేసే అవకాశం దక్కవచ్చు.ఇరు జట్లు ఇప్పటివరకు 135 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. అందులో భారత్ 34, ఇంగ్లండ్ 51 మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి. అయితే, భారత్ లో ఇరు జట్ల మధ్య జరిగిన 68 మ్యాచ్ ల్లో భారత్ 25 గెలిచి, 15 ఓడి, 28 డ్రా చేసుకుంది.కాగా, హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ పరాజయం పాలైంది. అయితే, ఆ తర్వాత పునరాగమనం చేసింది. విశాఖపట్నంలో జరిగిన మ్యాచ్ లో విజయం సాధించిన భారత జట్టు రాజ్ కోట్ లో జరిగిన ఏకపక్ష మ్యాచ్ లో 106 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా యశస్వి జైస్వాల్ నిలిచాడు. అదే సమయంలో జస్ప్రీత్ బుమ్రా జట్టులో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.గత మూడు మ్యాచుల్లో ఆ జట్టు ఓడిపోయింది. ఈ సిరీస్ లో ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలీ జట్టు తరపున అత్యధిక పరుగులు చేశాడు. గత నాలుగు మ్యాచుల్లో మూడు హాఫ్ సెంచరీలు సాధించి 328 పరుగులు చేశాడు. ఆ జట్టు తరపున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో టామ్ హార్ట్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో రెండు జట్లలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా హార్ట్లీ నిలిచాడు. అండర్సన్ 700 వికెట్లకు చేరువలో - జేమ్స్ అండర్సన్ 700 టెస్టు వికెట్లకు కేవలం రెండు వికెట్ల దూరంలో ఉన్నాడు. ముత్తయ్య మురళీధరన్ (800), షేన్ వార్న్ (708) మాత్రమే 700కు పైగా వికెట్లు తీశారు. 300 వికెట్లకు 8 వికెట్ల దూరంలో జడేజా - రవీంద్ర జడేజా టెస్టుల్లో 300 వికెట్ల మైలురాయికి చేరువలో ఉన్నాడు. ఈ ఘనత సాధించిన ఏడో భారత ఆటగాడిగా నిలవాలంటే మరో ఎనిమిది వికెట్లు కావాలి. వెయ్యి పరుగులకు జైస్వాల్ 29 పరుగులు దూరంలో - యశస్వి 8 మ్యాచ్ ల్లో 15 ఇన్నింగ్స్ ల్లో 971 పరుగులు చేశాడు.వాతావరణం గురించి మాత్రం ఇరుజట్లతోపాటు అభిమానులకు శుభవార్త అందడం లేదు. రేపు ఇక్కడ వాతావరణం చాలా దారుణంగా ఉంటుంది. 82 శాతం వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు ఇక్కడ ఉష్ణోగ్రత 9 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. గంటకు 6 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. ధర్మశాలలోని హెచ్ పీసీఏ స్టేడియంలో పిచ్ పేసర్లకు మరింత ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు ఇక్కడ జరిగిన 20 అంతర్జాతీయ మ్యాచ్ ల్లో 61.69 శాతం వికెట్లు ఫాస్ట్ బౌలర్లకే దక్కాయి. స్పిన్నర్లు 248కి గాను 95 వికెట్లు మాత్రమే పడగొట్టారు. అంటే, రెండు జట్లు అదనపు పేసర్లను బరిలోకి దింపడం గురించి ఆలోచించవచ్చు. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 3-1తో ఆధిక్యంలో ఉంది. తొలి మ్యాచ్ లో ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండో మ్యాచ్ లో భారత్ 106 పరుగుల తేడాతో, మూడో మ్యాచ్ లో 434 పరుగుల తేడాతో, నాలుగో టెస్టులో 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఐదో మ్యాచ్ మార్చి 7 నుంచి ధర్మశాలలో జరగనుంది.


ఇరుజట్లు..

**ఇంగ్లండ్ ప్లేయింగ్ 11:**

బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రౌలీ, బెన్ డకెట్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్, టామ్ హార్ట్లీ, మార్క్ వుడ్, జేమ్స్ ఆండర్సన్, షోయబ్ బషీర్.

ధర్మశాల టెస్టులో భారత ప్రాబబుల్ ప్లేయింగ్ 11: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, దేవదత్ పడిక్కల్/ రజత్ పాటిదార్, రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

## ఐపీఎల్ కోసం జియోతో జతకట్టిన ఎంఎస్ ధోని



టాటా ఐపీఎల్ 2024 సీజన్ అందించే క్రికెట్ విందును ఆస్వాదించేందుకు అభిమానులు సిద్ధమవుతున్న నేపథ్యంలో జియో సినిమా దీన్ని మరో ఉత్తేజకరమైన ఎడిషన్‌గా మార్చేందుకు తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్‌లో రెండు సినిమాలు ఉండగా మొదటి దానిలో ఎంఎస్ ధోని ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఈ మూడు వాణిజ్య ప్రచార చిత్రాలు టాటా ఐపీఎల్‌ను డిజిటల్‌లో వీక్షించ వచ్చు. గత సీజన్‌లో జియో సినిమాలో రికార్డు స్థాయిలో 449 మిలియన్ల మంది వీక్షించిన టాటా ఐపీఎల్‌తో పాటు డిజిటల్‌లో క్రీడల ప్రత్యక్ష ప్రసారాలను చూడాలని కోరుకుంటున్న వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ఈ క్యాంపెయిన్‌ను రూపొందించారు. కాగా, ది స్క్రిప్ట్ రూమ్ అందించిన కాన్సెప్ట్‌కు ఎర్లీ మ్యాన్ ఫిల్మ్స్ చిత్రరూపాన్ని ఇచ్చింది. ఇందులో ఎంఎస్ ధోని తాత, మనవడిగా ద్విపాత్రల్లో కనిపిస్తారు. ఇది ఒక సరదా కథనాన్ని కలిగి ఉంటుంది. తన ఫోన్ స్క్రీన్‌పై మనవడు టాటా ఐపీఎల్ మ్యాచ్‌ను తదేకంగా వీక్షిస్తూ ఉంటాడు. తాత కూడా తన ఫోన్‌లో అదే మ్యాచ్‌ని చూస్తూ ఉంటాడు. అదే సమయంలో తాత తన ఛాతీలో అసౌకర్యంగా ఉన్నట్లు కనిపిస్తాడు. అంబులెన్స్‌లో ఆసుపత్రికి వెళుతున్న సమయంలో అక్కడి మెడికల్ అటెండెంట్ కూడా తన ఫోన్‌లో ఆటను చూస్తూ ఉంటాడు. తాతామనవళ్లు నవ్వుకుంటూ వ్యాన్ వెనుక భాగంలో హాయిగా కూర్చుని మ్యాచ్ చూస్తూ ఉంటారు. తాత తేగడంతో కథనంలో మార్పు వస్తుంది. ఆయనకు అసౌకర్యం కేవలం గ్యాస్‌తోనే వచ్చిందని గుర్తిస్తారు. అప్పుడే మ్యాచ్‌లో ఆటగాడు ఒక సిక్సర్ కొడతాడు. దీంతో ఆ చిత్రానికి తెరపడుతుంది. ఈ క్యాంపెయిన్ టీవీ, డిజిటల్, సోషల్ మీడియాతో పాటు ప్రింట్‌లో త్వరలో అందుబాటులోకి రానుంది. అయితే, జియో సినిమా క్రియేటివ్ మార్కెటింగ్ హెడ్ షగున్ సెడా మాట్లాడుతూ.. ఈ క్యాంపెయిన్ ఇటీవలి కాలంలో వీక్షకుల మధ్య మనం చూసిన అతి పెద్ద వినియోగ మార్పుకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఎందుకంటే వారు తమ రోజు వారీ లైవ్ స్పోర్ట్స్ యాక్షన్‌ను వీక్షించేందుకు సంప్రదాయ విధానాల నుంచి డిజిటల్‌కి మారారని పేర్కొన్నారు.జియో సినిమా ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 టోర్నమెంట్‌ను సరసమైన ధరలో అందుబాటులోకి తీసుకురావడంతో పాటు భాష పరమైన అడ్డంకులు లేకుండా ప్రసారం చేస్తుంది. యాక్షన్‌లో ఎంఎస్ ధోనీని ప్రతి నిమిషాన్ని ఆరాధించే అభిమానుల అభిరుచికి అనుగుణంగా.. సృజనాత్మకతతో మేము దీన్ని రూపొందించాము అని జియో సినిమా క్రియేటివ్ మార్కెటింగ్ హెడ్ షగున్ సెడా తెలిపారు. ఇక, ఇది మాకు కేవలం క్యాంపెయిన్ కన్నా ఎక్కువ అని జియో సినిమా క్రియేటివ్ మార్కెటింగ్ హెడ్ షగున్ సెడా తెలిపారు. పెద్ద ఏజెన్సీ అధిపతులు దీన్ని "ఆదేశం"గా వ్యవహరిస్తారు..పలు చిత్రాలకు స్క్రిప్ట్ సిద్ధం చేయడం, ప్రొడక్షన్ టీమ్‌తో మమేకమై పని చేస్తూ, దాని ద్వారా వీక్షించడం అనేది ఒక తీవ్రమైన మరియు మానసికంగా సంతోషకరమైన ప్రయాణం" అని ది స్క్రిప్ట్ రూమ్ వ్యవస్థాపకుడు అయ్యప్పన్ పేర్కొన్నారు. "జియో సినిమా బృందం చూపించిన విశ్వసనీయత, సహృదయతకు కృతజ్ఞతలు. వారు మమ్మల్ని ఉత్తమ సృజనాత్మక అవుట్‌పుట్ వచ్చేలా ప్రోత్సహించినందుకు మాకు చక్కని సంతోషాన్ని ఇస్తోంది. మేము పూర్తి చేసిన పని పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ దీన్ని ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాము" అని ది స్క్రిప్ట్ రూమ్ వ్యవస్థాపకుడు అయ్యప్పన్ చెప్పుకొచ్చారు. అలాగే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఎంఎస్ ధోనికి చెందిన చెన్నై సూపర్ కింగ్స్ 2024 మార్చి 22న తలపడనుండగా.. దక్షిణాది డెర్బీతో జియో సినిమాలో టాటా ఐపీఎల్ 2024 ప్రారంభమవుతుంది. వీక్షకులకు హరియాణీని మొదటిసారిగా పరిచయం చేస్తుండగా.. 12 భాషల్లో 4కెలో తాజా సీజన్‌ను ఉచితంగా వీక్షించేందుకు అవకాశం కల్పించారు. మొదటిసారి హీరో క్యామ్‌తో సహా మల్టీ-క్యామ్ ఎంపికలు, జీతో ధన్ ధనా ధన్‌తో సహా మరెన్నో ఫ్యాన్స్ ఎంగేజ్‌మెంట్ ఫీచర్‌లను వినియోగదారులు ఆస్వాదించవచ్చు.




EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com